నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
మంగళవారం | జనవరి 09, 2024 | www.navatelangana.com

జిల్లా కలెక్టర్‌ను కలసిన ట్రైనీ ఐపీఎస్ శుభంనాగ్



నవతెలంగాణ-వరంగల్

శిక్షణ నిమిత్తం వరంగల్ పోలీస్ కమిషనరేట్ వచ్చిన నూతన ట్రైనీ ఐపీఎస్ శుభం నాగ్ వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యను కలెక్టరేట్ కార్యాలయములో మర్యాదపూర్వకంగా సోమ వారం కలుసుకోని పుష్ప గుచ్చం అందజేశారు. అదేవిధంగా జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానా జీ వాఖేడే ను కూడా ఆయన మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కను అందజేసారు.

రాష్ట్రస్థాయి కరాటేలో సెయింట్ థెరిస్సా విద్యార్థి ప్రతిభ



నవతెలంగాణ-నెక్కొండ

రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో నెక్కొండలోని సెయింట్ థెరిస్సా హై స్కూల్ విద్యార్థి ప్రతిభచాటి మొదటి స్థానం సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చల్లా యాకుబ్‌రెడ్డి చెప్పారు. వరంగల్‌లో రాష్ట్రస్థాయి చాంపియన్‌షిప్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన కరాటే పోటీల్లో పాఠశాల విద్యార్థి మాలోతు భరత్‌కుమార్ బ్లాక్‌బెల్ట్ అండర్-13 విభాగంలో మొదటి స్థానం సాధించాడన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభచాటిన మాలోతు భరత్‌కుమార్‌ను పాఠశాలలో సోమవారం జరిగిన కార్యక్రమంలో కరస్పాండెంట్ యాకుబ్‌రెడ్డి, డైరెక్టర్ మమతరెడ్డి, కరాటే మాస్టర్ కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు మాలోతు దేవేందర్, శ్రీకాంత్, శ్రీనివాస్, రమేష్, లావణ్య, అనిత, రమ్య, సుధాకర్, పిఈటి రఘులు అభినందించారు.

వేగంగా దరఖాస్తుల కంప్యూటరీకరణకు చర్యలు

- సీఎంఆర్ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలి
- పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి



నవతెలంగాణ-వరంగల్

హైదరాబాద్ డాక్టర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరాఫరాల శాఖ అధికారులతో ప్రజాపాలన ధరఖాస్తుల కంప్యూటరీకరణ, కస్టమ్ మిల్లింగ్ రైస్ వానాకాలం, యాసంగిపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన ముఖ్యకార్యదర్శి శాంత కుమారి, ప్రధాన కార్యదర్శి, కమిషనర్ డీఎస్.చౌహాన్‌లు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వానాకాలం, యాసంగి 22-23, మిల్లర్లు వారికి కేటాయించిన రోజు వారి లక్ష్యాలను మిల్లింగ్ కెపాసిటీ ప్రకారం, డైలీ టార్గెట్ పూర్తి చేసేందుకు జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య జిల్లాలో ఎలాంటి జాప్యం లేకుండా సీఎంఆర్ డెలివరీ లక్ష్యాన్ని పూర్తి చేయుటకు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లక్ష్యాలు పూర్తి చేయువరకు సంబంధిత మిల్లులు ను తనిఖీలు నిర్వహించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్వినితానాజీవాకాడే, డీఎం సివిల్ సప్లై చందన్ కుమార్, డీసీఎస్‌ఓ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ సీటుకు మహబూబాబాద్‌లో పోటాపోటీ



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో పోటీ చేయడానికి ఆశావహులు పార్టీ టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాల్లో వున్నారు. అటు కాంగ్రెస్‌లో ఇటు బిఆర్‌ఎస్‌లోనూ పోటాపోటీగా అభ్యర్థులు పార్టీ టికెట్ కోసం గాడ్ ఫాదర్‌లను ఆశ్రయిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పార్టీ టికెట్‌ల కోసం తీవ్ర పోటీ నెలకొంది. శాసనసభ ఎన్నికల్లో పార్టీ టికెట్ దక్కని వారు ఎంపి టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 6 నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యేలే వున్నారు. కేవలం భద్రాచలం నియోజకవర్గంలో మాత్రమే బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే వున్నారు. కాంగ్రెస్ పార్టీ తరుపున ఈ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని టిపిసిసి నియమించింది. అటు ఖమ్మం, ఇటు మహబూబాబాద్ పార్ల మెంటు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయ డానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరించ నున్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గం (ఎస్టీ) భౌగోళికంగా ఎక్కువ విస్తీర్ణంతో వున్న నియోజకవర్గం. ఈ లోక్‌సభ నియోజకవర్గంలో అసెంబ్లీ నియోజకవర్గాలు ఎక్కువగా ఎస్టీలకు రిజర్వ్ అయివున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగు (ఎస్టీ), నర్సంపేట, మహబూబాబాద్ (ఎస్టీ), డోర్నకల్ (ఎస్టీ) నియోజకవర్గాల్లో 3నియోజకవర్గాలు ఎస్టీలకు రిజర్వ్‌డ్ కావడం గమనార్హం. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పినపాక, ఇల్లందు, భద్రాచలం నియోజకవర్గాలు సైతం మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోనివే. ఈ మూడు నియోజకవర్గాలు సైతం ఎస్టీలకు రిజర్వ్ అయిన నియోజకవర్గాలకే కావడం విశేషం.

- పార్టీ టికెట్ కోసం ఆశావహుల యత్నాలు

ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్, బిఆర్‌ఎస్ మధ్యనే గట్టి పోటీ వుండనుంది. బిజెపి పోటీ చేసినా ప్రధానంగా ద్విముఖ పోటీ వుంటుందని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. బిజెపి పోటీచేసినా పెద్దగా పోటీనిచ్చే అవకాశం లేదు.

6 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ విజయం

మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలోని 7 శాసనసభ నియోజకవర్గాల్లో 6 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే ఎమ్మెల్యేలుగా విజయం సాధించారు. కేవలం భద్రాచలం నియోజకవర్గంలో మాత్రమే బిఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. దీంతో మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గంపై బీఆర్‌ఎస్ ఆశలు పెట్టుకోవడానికి అవకాశం లేకుండాపోయింది.

కాంగ్రెస్‌లో పోటాపోటీ..

అధికార కాంగ్రెస్‌లో మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో కాంగ్రెస్ టికెట్‌కు డిమాండ్ తీవ్రంగా వుంది. మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాంనాయక్ ముందు వరుసలో వున్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి అత్యంతసన్నిహితుడు కావడంతో 'పోరికనే అభ్యర్థి అన్న ప్రచారం జరుగుతుంది. శాసనసభ ఎన్నికల్లో మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ టికెట్‌నాశించి భంగపడ్డ బెల్లయ్యానాయక్, డోర్నకల్ కాంగ్రెస్ టికెట్‌నాశించి భంగపడ్డ నెహ్రూనాయక్ సైతం ఇప్పుడు ఎంపి టికెట్‌నాశిస్తున్నారు.

పోరిక బలరాంనాయక్‌తోపాటు బెల్లయ్యనాయక్, నెహ్రూనాయక్‌లు పార్టీ టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. 2009 ఎన్నికల్లో పోరిక బలరాంనాయక్ మొదటిసారి పోటీచేయడంతోపాటే విజయం సాధించి కేంద్ర సహాయ మంత్రిగా పనిచేశారు. న్యూఢిల్లీలో పార్టీ అగ్రనేతలతో ఆయనకు సత్సంబంధాలున్నాయి. దీంతో ఎంపి టికెట్ నాదేనన్న ధీమాలో పోరిక బలరాంనాయక్ వున్నారు.తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన బెల్ల య్యనాయక్ సైతంఎంపిటికెట్ కోసం తీవ్రంగా ప్రయ త్నిస్తున్నారు.

బీఆర్‌ఎస్‌లో కలవరం

మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ టికెట్ కోసం పోటీ నెలకొంది. ప్రస్తుత ఎంపి, మహబూబాబాద్ జిల్లా బీఆర్‌ఎస్ అధ్యక్షురాలు మాలోత్ కవిత మళ్లీ పార్టీ టికెట్‌నాశిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో సిట్టింగ్ అభ్యర్థులను మార్చితే ఫలితాలు సానుకూలంగా వుండేవని పార్టీ నాయకత్వంలో అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యేలకే పార్టీ టికెట్లు ఇవ్వడం వల్లనే పార్టీ ఓడిపోయిందన్న అభిప్రాయాలు నాయకత్వంతోపాటు పార్టీ కేడర్‌లోనూ వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో పార్లమెంటు నియోజకవర్గాల్లో అభ్యర్థులను మార్చితే ఫలితాలు సానుకూలంగా వుంటాయన్న అభిప్రాయాలున్నాయి. ఈక్రమంలో సిట్టింగ్ ఎంపీలను మార్చితే బిఆర్‌ఎస్ పార్టీ నుండి మాజీ ఎంపి సీతారాంనాయక్‌కు అవకాశం ఇచ్చే ఛాన్స్ వుందని ప్రచారం జరుగుతుంది. లేదంటే మాలోత్ కవితనే అభ్యర్థిగా ప్రకటించే అవకాశం లేకపోలేదు.

సామాజిక విద్య విప్లవ జ్యోతి సావిత్రిబాయి



నవతెలంగాణ-మట్టెవాడ

సామాజిక విద్యా విప్లవ చైతన్య మూర్తి సావిత్రిబాయిపూలే అని సామాజిక విద్యా విప్లవ జ్యోతి సావిత్రిబాయి పూలే ఆమె ఆశయాలను కొనసాగించాలని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నల్లిగంటి రత్నమాల అన్నారు.సోమవారం ఐద్వా రాష్ట్ర పిలుపులో భాగంగా అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం రామన్నపేట్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 193వ జయంతిని నల్ల రేణుక అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వారాష్ట్ర సహాయ కార్యదర్శి నళిగంటి రత్నమాల మాట్లాడుతూ 18వ శతాబ్దంలో అస్పృశ్యులను అట్టడుగు వర్గాలకు చెందిన వారిని విద్యకు దూరంగా ఉంచారు. చదువుతే నాలుకలు తెగ నరకడం చదువు వింటే చెవుల్లో సీసం పోయడం ఇంకా వారిపై అఘాయిత్యాలకు పాల్పడడం వంటి ఘటనలు జరుగుతుండేవి ఆ కాలంలో సావిత్రిబాయి పూలే వారిని చేరదీసి ప్రత్యేక పాఠశాలలు నిర్మించి వారికి విద్య అందించేది అప్పుడే సావిత్రిబాయి పూలే జ్యోతిరావు పూలేలు 52పాఠశాలలను ఏర్పాటు చేసి విద్య అందించిన చరిత్ర వారికే ఉంది నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం సనాతన సాంప్రదాయాల పేరిట అసమానతను పెంచి పోషిస్తూ నేటికీ మహిళలను వంటింటికే పరిమితం చేసేలా అసమానతను ముందుకు తెస్తుందన్నారు ఈ నేపథ్యంలోనే మహిళలపై తీవ్రమైన హింస పెట్రేగుతుందన్నారు నేడు విద్య పేదలకు అట్టడుగు వర్గాలకు అందని ద్రాక్షగానే మిగిలిందన్నారు. ప్రభుత్వాలు విద్యను వైద్యాన్ని కార్పొరేట్కరించడం వల్ల డిగ్రీ పూర్తి చేసిన వారు పైచదువులను కొనుక్కోలేని స్థితిలో ఉన్నారన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వైద్యానికి ప్రత్యేక నిధులు కేటాయించి ప్రభుత్వమే నిర్వహించినట్లయితే పేదలందరికీ విద్యా వైద్యం అందుతుందన్నారు సావిత్రిబాయి పూలేజయంతి సంస్మరణ సభలో 5వ సీనియర్ నాయకులు రంగరాజువిజయ, కార్యదర్శి సరిత, ఏరియా సహాయ జిల్లా ఉపాధ్యక్షులు టి.భవాని,కార్యదర్శి సంగీత ,కోమల, రాజమణి, జుబేదా బేగం, సుల్తానా జుబేదా, గోరిబి, ఆరూరి కోమల, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్‌కు ముందే సంక్షేమ పథకాలు ఎందుకివ్వలేదు

- కాగితాలు తెచ్చి..కొబ్బరికాయ కొట్టడం అభివృద్ధి కాదు..
- బీఆర్‌ఎస్‌కు ఓటేసినా ఇండ్లు ఇస్తాం..
- దివాళాకోరుతనం మానుకోకపోతే బుద్ధి చెబుతాం
- పెద్దిపై ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ధ్వజం



నవతెలంగాణ-నర్సంపేట

'ఎన్నికల కోడ్‌కు ముందే సంక్షేమ పథకాలు ఎందుకు అమలు చేయలేదు..అభివృద్ధి పనులు ఎందుకు చేపట్టలేదు..తాను నిధులు ఆపుతున్నానని తప్పుడు కూతలు కూస్తే బుద్ధిచెప్పాల్సి వస్తుంది..ఎన్నికల ముందు ఏవో కాగితాలు తెచ్చి, కొబ్బరి కాయలు కొట్టాగానే అభివృద్ధి ఎలా అవుతుంది..చేయాలనే చిత్తశుద్ధి ఉంటే ఐదేళ్లలో ఎందుకు చేయలేకపోయావు..ఐదేండ్లు పూట గడుపుకొని దివాళాకోరుతనంగా మాట్లాడితే ఊర్కునేది లేదు.. అన్ని శాఖలపై సమీక్ష చేస్తాం.. నీవు పదవీ అనుభవించిన సివిల్‌సప్లయ్ భాగోతాన్ని కూడా బయటపెడుతాం..' అని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని హెచ్చరించారు. సోమవారం క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఐదేళ్ల పదవిలో ఉండి ఏంచేయలేక ఎన్నికల ముందు జీవోల పేరిట కాగితాలు చూపించి ప్రజలను మోసగించాడన్నారు. ఎన్నికలవరకు కాలయాపన చేసి దళిత బంధు, గృహలక్ష్మీ పథకాలను అమలు చేయలేదన్నారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఎందుకు లబ్దిదారులను ఎంపికచేసి అమలు చేయలేదో చెప్పాలన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పైలెట్ ప్రాజెక్టు 2023 సెప్టెంబర్ నెలలో తీసుకొచ్చాడన్నారు. పూర్తి స్థాయిలో అందించాలననే చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. యాంత్రీకరణ పరికరాలు ఓపెన్ మార్కెట్ ధరలకు మించి ఉండడం చేత రైతులెవ్వరూ తీసుకొనేందుకు ముందుకు రాలేదని గుర్తు చేశారు. ప్రతిస్కీమ్ ఎన్నికలకు యేడాది ముందు తెచ్చి ప్రజలను దగా చేశాడని విమర్శించారు. తెచ్చిన పనులకు, పథకాలకు మంజూరు తప్పా నిధులేవని ఎద్దేవజేశారు. నిధులు లేక కాంట్రాక్టర్‌లకు బిల్లులు ఇవ్వక పనులు ముందుకు సాగలేదన్నారు. చెక్‌డ్యామ్‌లు కూడా ఉత్తి కాగితాలేనని, పనులు చేయాలనే నిజాయితీ లేదు, ప్రజా సేవపై నిబద్ధత లేదని దుయ్యబట్టారు.

తాము 2013లో నర్సంపేట-నెక్కొండ మార్గాన్ని డబుల్ రోడ్డుగా చేసి చూపించామన్నారు. 2004 నుంచి 2014 వరకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చాం..ఈ ఐదేళ్లలో ఒక్కఇల్లు ఇవ్వకపోగా తానేదో నిధులను నిలిపివేస్తున్నట్లు సిగ్గు లేకుండా మాట్లాడడడం దివాళాకోరుతనమే అవుతుందన్నారు. మాధవరెడ్డి ఆపటోడు కాదు.. పనులు చేసి నిరూపించినోడిని, ఇవాల రాజకీయాలకు రాలేదని 40 ఏళ్లుగా ప్రజలకు సేవలు చేస్తూ ఈ స్థాయికి వచ్చామన్నారు.

ప్రతి పథకాన్ని మళ్లీ మేమే ఇస్తాం..బీఆర్‌ఎస్‌కు ఓటేసిన వారికి కూడా ఇండ్లు ఇస్తామని స్పష్టం చేశారు. వీరి మాటలు నమ్మి ఇండ్లు నిర్మించుకున్న వారిని ప్రజాపాలనలో ధరఖాస్తులు చేసుకొమ్మని చెప్పాం, వారికి కూడా ఇచ్చి తీరుతామన్నారు. త్వరలో ప్రతి శాఖను సమీక్షచేస్తాం..నీవు పదవీ చేపట్టిన సివిల్ సప్లయ్‌పై కూడా రివ్యూ చేస్తాం..నీ బాగోతం బయటకు తీస్తామని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని ఉద్దేశించి హెచ్చరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతాం..ప్రజలకు అండగా ఉంటామని ఉద్ఘాటించారు.

ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కెళ్లపెల్లి రవీందర్‌రావు, టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు బత్తిని రాజేందర్, నాయకులు పాలాయి శ్రీనివాస్, తోకల శ్రీనివాసరెడ్డి, వేముల సాంబయ్య, భూక్య గోపాల్ నాయక్, ఎర్ర యాకూబ్‌రెడ్డి, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నంటి పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

మిర్చి రైతులను దోచుకునే పద్ధతి మానుకోవాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్



నవతెలంగాణ-కాశిబుగ్గ

రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి మార్కెట్ కు తీసుకువస్తే వ్యాపారులు సిండికేట్‌గామారి ధరలు తగ్గించి కొనుగోలు చేస్తూ రైతును దోపిడీ చేయడం సరైన విధానం కాదని ఇలాంటి విధానాన్ని వెంటనే మానుకోవాలని తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ హెచ్చరించారు. ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో సోమవారం మిర్చి రైతులు ఆందోళనకు సోమిడి శ్రీనివాస్ సంఘీభావం ప్రకటించారు. అనంతరం మార్కెట్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టిన రైతు ప్రకతి వైపరీత్యాలను, చీడపురుగుల వలన సరైన పంట పండక, చేతికి వచ్చిన కొద్దిపాటి సరుకులు మార్కెట్లోకి తీసుకు వస్తే వ్యాపారులు ధరలు తగ్గించి కొనుగోలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. మార్కెట్ అధికారులు రైతుల పక్షాన నిలబడి న్యాయం చేయాలని కోరారు. వ్యాపారులు తమ దోపిడీ విధానాన్ని మానుకోకపోతే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

ఎస్‌ఆర్‌ఎస్‌పీ జలాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-రాయపర్తి

ఎస్‌ఆర్‌ఎస్‌పీ జలాలను సద్వినియోగం చేసుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మైలారం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గేట్లను ఎత్తగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ రైతులకు సకాలంలో సాగునీరు అందించడానికి రిజర్వాయర్ గేట్లను ఎత్తడం జరిగిందన్నారు. రైతాంగ అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. కర్షకుల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతు భరోసా కల్పించడంతో పాటు పంటభరోసా కల్పించడం జరుతుంన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఆర్‌ఎస్పీ అధికారులు కిరణ్ కుమార్, బాలదాసు తదితరులు పాల్గొన్నారు.

బైండోవరైన వారి బతుకుల్లో వెలుగులు నింపాలి



నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొని జైలు జీవనం గడిపిన వారిని రిమాండ్ అయిన వారితో పాటు బైండోవర్ అయిన వారిని పరిగణలోకి తీసుకోవాలని వరంగల్ ఉమ్మడి జిల్లా ఉద్యమకారుల సంఘం కన్వీనర్ మరుపల్ల రవి కలెక్టర్ కార్యాలయం ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రావీణ్యకి వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు హామీల్లో భాగంగా ఉద్యమకారులకు 250 గజాలు ఖాళీ స్థలం రూ.25వేలు పెన్షన్ ఇస్తామని ప్రకటించగా ఉద్యమకారుల జీవితాలలో వెలుగు నింపినట్లయిందని, ప్రభుత్వం ప్రకటించిన ఈ పథ కాన్ని త్వరితగతిలో అమలయే విధంగా తమవంతుగా అధికారులకు పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు ఆదేశాలు ఇవ్వాలని వరంగల్ ఉమ్మడి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో ఉద్యమకారుల వివరాలను వెల్లడించాలని సాధనకోసం తమ జీవితాలను పణంగా పెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్న ఈ ఉద్యమకారులకు తమవంతు సహాయం, చేయూతనిచ్చి సహకరించవలసిందిగా కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు చేసు కోవడానికి గడువు అయిపోయినందున తమరు దయచేసి ఉద్యమకారులు దరఖాస్తు చేసుకోవడానికి జిల్లా కేంద్రంలో ఒక సెంటర్ ఏర్పాటు చేయించ గలరని, వినతి పత్రం కలెక్టర్ కి ఇవ్వగా కలెక్టర్ ప్రావీణ్య ప్రభుత్వ దష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉద్యమకారులు శంకేసి లింగమూర్తి, దిండిగాల సోమేశ్వర్, నరేష్, మోక్ష, మెంతుల యాదగిరి, సోమ మధుకర్, బొమ్మగాని కుమారస్వామి, సురేందర్, గొలను కొండ ఉపేంద్ర, ముస్కే ప్రమీలాదేవి, పప్పుల మంజుల, కొడిపాక రమాదేవి, ఆవునూరి లక్ష్మి, పల్లకొండ యాకలక్ష్మి తదితరులు ఉన్నారు.

ప్రజావాణి వినతులు సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్



నవతెలంగాణ-వరంగల్

ప్రజా వాణి వినతులు సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం జరిగిన ప్రజావాణి కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, అదన కలెక్టర్ అశ్వినితానాజీవాకడే, ఆర్డిఓ వాసు చంద్ర, ఆర్డిఓ నర్సంపేట కష్ణవేణి, డీఆర్‌డీఓ సంపత్‌రావులతో కలసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా వాణిలో జిల్లాకు సంబంధించిన 66 దరఖాస్తులను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా సంబంధిత శాఖల అధికారులకు పంపించడం జరిగిందని ఆ దరఖాస్తులను మానవతా దక్పథంతో పరిశీలించి తీసుకొన్న చర్యలపై నివేదికను ఆన్‌లైన్ స్ప్రెడ్ షీట్‌లో అప్‌లోడ్ చేయాలని సంబంధిత జిల్లా అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణిలో స్వీకరించిన 58 దరఖాస్తుల్లో బల్దియాకు 8, భూ సంబంధిత సమస్యలు 13, రెవెన్యూ సమస్యల పై 7, డీ ఆర్డీవో 3, సివిల్ సప్లై 1, జిల్లా పంచాయితీ అధి కారి1, మిగతావి ఇతర శాఖలకు సంబందించిన, దరఖాస్తులు వచ్చాయని, ఆయా దరఖాస్తు లను సంబంధితశాఖల అధికారులకు తగు చర్య నిమిత్తం ఎండార్స్ చేసి అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశ దరఖాస్తు గడువు పొడిగింపు

నవతెలంగాణ-వరంగల్ / హనుమకొండ

గురుకుల పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్స రానికి 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తు గడువు ఈ నెల 20 వరకు పొడిగించినట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల జిల్లా కో-ఆర్డినేటర్ సమ్మయ్య తెలిపారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో ఇంగ్లిష్ మీడియంలో 5వ తరగతిలో ప్రవేశానికి అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దర ఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసు కున్న వారికి ఫిబ్రవరి 11న ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వ హించి మెరిట్, రిజర్వేషన్ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేయడం జరుగు తుందని తెలిపారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యా ర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హుల ని, విద్యార్థులు బోనఫైడ్ లేదా స్టడీ కండక్ట్ సర్టిఫికెట్‌ను దరఖాస్తు వెంటజత చేయాల్సి ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 180042545678 టోల్ ఫ్రీ నంబరుకు సంప్రదించాలని ఆయన కోరారు.

రైలుకింద పడి రైల్వే ఉద్యోగి మృతి

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ రైల్వేస్టేషన్‌లో సోమవారం ఉదయం రైలు కిందపడి రైల్వే ఉద్యోగి సందబోయిన నాగరాజు(50) మృతిచెందాడు. రైల్వే హెడ్‌కా నిస్టేబుల్ సుదర్శన్ తెలిపిన వివరాల ప్రకారం డోర్నకల్ రైల్వేస్టేషన్‌లో పాయింట్‌మెన్‌గా పనిచేస్తున్న సందబోయిన నాగరాజు (50) నెక్కొండ రైల్వేస్టేషన్‌లో సోమవారం ఉదయం కేసముద్రం వైపు డౌన్‌లైన్‌లో కృష్ణాఎక్స్‌ప్రెస్ కిందపడి మృతిచెందాడన్నారు. మృతుడు గతంలో నెక్కొండ స్టేషన్‌లో పనిచేసి బదిలీపై డోర్నకల్‌లో విధులు నిర్వహిస్తున్నాడని డిసెంబర్ 26 నుంచి సెలవులో ఉన్నట్లు చెప్పారు. మృతుడికి భార్య నర్మద, కుమారుడు యశ్వంత్ ఉన్నారు. కేసు నమోదు చేసుకున్న రైల్వే పోలీసులు శవపంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఎంజీఎంకు తరలించారు.



గృహలక్ష్మీ లబ్దిదారులకు వెంటనే బిల్లులు చెల్లించాలి



నవతెలంగాణ-నెక్కొండ

గృహలక్ష్మీ పథకంలో ఇండ్ల నిర్మాణాలను చేపట్టిన ప్రతి లబ్దిదారుడికి తక్షణం బిల్లులు చెల్లించాలని మండలసభలో ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. నెక్కొండ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ జాటోత్ రమేష్‌నాయక్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంకు జెడ్పిటిసి సరోజనహరికిషన్, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీఓ శ్రీనివాసరావుతోపాటు ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు హజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీపీతోపాటు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు, ఎంపీటీసీ సంగని సూరయ్య, సర్పంచ్ మాలోతు పూర్ణ, టేకులకుంటతండా సర్పంచ్ మాలోతు విజయప్రతాప్‌లు మాట్లాడుతూ గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రారంభించిన గృహలక్ష్మీ పథకంలో మంజూరై ప్రొసిడింగ్స్ ఇచ్చిన ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దుచేయడం దారుణమన్నారు. ఎంతో ఆశలో ప్రొసిడింగ్స్ వచ్చిన లబ్దిదారులు ఇండ్ల నిర్మాణాలను మొదలెట్టుకున్నారని, వారికి ప్రొసిడింగ్స్‌ను రద్దు చేసి అన్యాయం చేయొద్దన్నారు. నిరుపేదలకు ప్రభుత్వం ఇండ్ల మంజూరు చేస్తే నేడు కాంగ్రెస్ రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం అహంపూరితమన్నారు. మంజూరై ఇండ్ల నిర్మాణం చేపట్టిన లబ్దిదారులను విచారణ చేసి వారికి బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలపై నిర్లక్ష్యం చేయ్యకుండా తక్షణం అర్హులందరికి పథకాలను అమలుచేయాలన్నారు. కొన్ని గ్రామాల్లో మిషన్ భగీరథ మంచినీరు అందడంలేదని తక్షణం నీటి సరఫరా చేపట్టాలని ప్రజాప్రతినిధులు కోరారు. సమావేశంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్, సర్పంచ్ హనుమంతరావు, ఆశమ్మ, పూర్ణ, పశువైద్యాధికారి మమత, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ నరేందర్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
మంగళవారం | జనవరి 09, 2024 | www.navatelangana.com

అవినీతి అక్రమాలపై న్యాయ విచారణ జరిపించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నాణ్యతలేని పాలు, పెరుగు, కిరాణసామాన్లను పంపిణీ చేస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్, బిఎస్ఎఫ్ కేయూ అధ్యక్షులు కల్లేప ల్లి ప్రశాంత్ డిమాండ్ చేశారు. సోమవారంర వారు విలేకరు లతో మాట్లాడుతూ గత ఐదేళ్లుగా యూనివర్సిటీ హాస్టల్స్ కేం ద్రంగా జరుగుతున్న అవినీతి అక్రమాలపై వెంటనే న్యాయవి చారణ చేపట్టాలని డిమాండ్ చేశారు , ఎలాంటి నిబంధనలు పాటించకుండా కాంట్రాక్టర్లతో అధికారులు కుమ్మక్కై నాణ్యత లేని పాలు పెరుగు కిరాణ సమన్లు సప్లై చేస్తున్నారన్నారు. ఎవరైతే అధికారులు అవినీతి అక్రమాలకు పా ల్పడ్డారో వారిపై న్యాయ విచారణ జరిపించి నివేదికను బహిర్గతం చేయాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ అధ్యక్షులు హథిరం , కమిటీ సభ్యులు స్టాలిన్ జస్వంత్ రోహిత్ బిఎస్ఎఫ్ నాయకులు మధు రాజేష్ పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతును బలపరచండి : బక్క జడ్సన్

నవతెలంగాణ-హన్మకొండ



తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రశ్నించే గొంతుకను బల పర చాలని నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయులు, సమగ్ర విద్యకు చెందిన వారితో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన వరంగల్ ప్రెస్ క్లబ్ లో మాట్లాడారు. నీళ్ల నిధులు నియామకాల కోసం ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఏమి దక్కకుండా చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు బొంద పెట్టారని ఏ ఆకాంక్ష కోసం రాష్ట్రం ఏర్పడ్డదో ఆ కల నెరవేరుటకు గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోరాడే గొంతుకకే మద్దతు తెలపాలని బక్క జడ్సన్ కోరారు. ఉన్నత విద్యవంతులు రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో మద్దతు పలకాలని బక్క జడ్సన్ కోరారు.

కార్మికులకు అండగా 'నవ తెలంగాణ' : సీఐ

- నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-శాయంపేట

బడుగు బలహీన వర్గాలకు, కార్మికులకు అండగా 'నవతెలంగాణ' పత్రిక నిలుస్తుందని శాయంపేట సర్కిల్ సిఐ మల్లేష్ అన్నారు. మండల కేంద్రంలోని సీఐ చాంబర్లో సోమవారం 'నవతెలంగాణ' పత్రికా ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సీఐ మల్లేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజ లకు మధ్య వారధిగా పత్రిక నిలుస్తుందన్నారు. సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చి ఎండగట్టాలన్నారు. 'నవతెలంగాణ' పత్రిక నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తూ, దినదినం ప్రజల్లో ఆదరణ పెంచుకుందని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఇతర పత్రికలకు ఏమాత్రం తీసిపోకుండా ముందంజలో ఉండడం శుభ పరిణామమనీ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కందగట్ల రవి, సిపిఐ మండల నాయకులు బత్తిని సదానందం, రిపోర్టర్ తిలక్ బాబు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ నమోదు వేగవంతం చేయాలి

- సీఈవో వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-కమలాపూర్



ప్రజా పాలన దరఖాస్తులను ఆన్లైన్లో సక్రమంగా నమోదు చేయాలని సిఈఓ వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియను ఎంపీడీవో బాబుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులన్నీ జాగ్రత్తగాఆన్లైన్లో నమోదు చేయాలని దరఖాస్తుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహించవద్దన్నారు. ప్రతి దరఖాస్తు ఆన్లైన్లో నమోదు చేయాలని కోరారు. మండల వ్యాప్తంగా ప్రజా పాలన దరఖాస్తులు 40 వేలకు పైగా దరఖాస్తులు రాగా ఈనెల 12 నాటికి పూర్తి చేసే ప్రక్రియలో అధికారులు ఏర్పాట్లు చేసినట్లు ఎంపీడీవో బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో విమల, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఫుడ్ సేఫ్టీ అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-సుబేదారి



ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ప్రజలు తినే ఆహార పదార్థాల తయారీలో శుభ్రత పాటించకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వాటిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ హనుమకొండ జిల్లా ఫుడ్‌సేఫ్టీ, అండ్ కంట్రోల్ అధికారులకు అనేకసార్లు ఫిర్యాదు చేసిన, పట్టించుకోవడంలేదని, వారికి అండగా నిలబడుతూ వత్తాసు పలికే విధంగా వ్యవరిస్తున్న ఫుడ్ సేఫ్టీ అండ్ కంట్రోల్ అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి. తిరుపతి, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కు వినతిపత్రం అందజేశారు. హనుమకొండ నగరంలో హెూటల్, బిర్యాని, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, బేకరీలు ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదు. నాలాల పక్కన మీద స్వీట్ హౌస్ నిర్వహణ చేయడం వల్ల అందులో ఉన్న దుర్గంధం ఈగలు దోమలు వాటి మీద చేరుతున్నాయి, బేకరీలలో నిలువ ఉంచిన పదార్థాలను కుళ్ళి పోయిన వాటిని అమ్ముతున్నారు. ఫాస్ట్ ఫుడ్‌సెంటర్లలో కల్తీ నూనెను వాడుతూ ప్రజల అనారోగ్యానికి కారణం అవుతున్నారని, చికెన్,మటన్ సెంటర్లలో మిగిలిన వాటిని తక్కువ ధరకు బిర్యాని సెంటర్లకు పంపించడం వాటిని వండి ప్రజలకు పెడుతున్నారని, నగరం ప్రజల ప్రాణలతో చెలగాటమాడుతున్న బిర్యాని ఫాస్ట్ ఫుడ్ స్వీట్ హౌస్ బేకరీ తనిఖీలు నిర్వహించి,చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు.

జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ అభినందన సభ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండలోని జిల్లా గ్రంథాలయ సంస్థలో చైర్మన్ మహ్మద్ అజీజ్ ఖాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ సముద్రాల మధు వీడ్కోలు అభినందన సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శేశిజా దేవి మాట్లాడుతూ చైర్మన్‌పదవీ కాలంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అత్యున్నత స్థానానికి, అభివద్ధికి, ఎన్నలేని సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు. వారిసేవలు గ్రంథాలయ సంస్థ ఉద్యోగులకు, గ్రంథాలయ సంస్థ పాఠకులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ లైబ్రేరియన్ కరుణాకుమారి, జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమారస్వామి గ్రేడ్-2, లైబ్రేరియన్ మల్సూర్, గ్రేడ్-3 లైబ్రరీయన్ పురుషోత్తం, రాజేశ్, గ్రంథపాలకులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాపారావు కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ డిఈ చింతపట్ల పాపరావుదశదిన కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాపారావు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, నిమ్మాని శేఖర్ రావు, ఎంపిటిసిలు బోట్ల మహేంద్ర, సరోజన, టౌన్ ప్రెసిడెంట్ కూసం రామచందర్, రతన్ రావు, వంగాల రవీందర్, దిల్లునాయక్, భాస్కర్‌నాయక్, మాధవరావు, గోదుగు బిక్షపతి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

అడ్రస్‌లేని మండల అగ్రికల్చర్ అధికారి



- అందుబాటులో ఉండని ఏవోతో రైతుల అవస్థలు
- ఫీల్డ్ పేరుతో విధులకు ఎగనామం
- పట్టించుకోని ఉన్నతాధికారులు

నవతెలంగాణ-ఆత్మకూరు

మండల వ్యవసాయ అధికారి తీరే సెపరేటు. రైతులకు అందుబాటులో ఉండకుండా చుక్క చూపిస్తున్నాడు. గ్రామాల నుండి మండల కేంద్రానికి సమాచారం కోసం వస్తే ఉండడు ఏ సమాచారం తన దగ్గర ఉండదు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న ఏవో తీరు పట్ల మండల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే ఆత్మకూరు మండల వ్యవ సాయశాఖ పరిధిలో ఆత్మకూర్,నీరుకుళ్ళ,పెద్దాపూర్ మూడు క్లస్టర్‌లకు రైతు వేదికలు ఉన్నాయి. ఆయా క్లస్టర్లకు అధికారిగా మండల వ్యవసాయ అధికారిగా పొనుగోడు యాదగిరి వ్యవహరిస్తున్నారు. యాదగిరి క్షేత్రాస్థాయి లో పంటల పరిశీలన పే రుతో విధు లకు డుమ్మా కొడుతున్నారని రైతులు అన్నారు. ఆయా క్లస్టర్ల రైతులు ఫోన్ చేస్తే అధికారి మాట్లాడుతూ ఫీల్డ్‌లో అక్కడ, ఇక్కడ న్నా అంటూ మా యమాలు చెబుతూ నేను మిమ్మల్ని ఇప్పుడూ కలవలేను మీ అధికారి దగ్గరకు వెళ్లి కలవాలని చె బు తున్నాడని రైతులు అంటున్నారు. మండలంలో ఆయా క్లస్టర్లపరిధిలో రైతులకు అందుబాటులో ఉండటం లేదని రైతులు బాహాటంగా అంటున్నారు. రైతులు రైతు బీమా, రైతుబంధు సంబంధించిన వివరాలు తెలపాలని కోరగా. నేను ఫీల్డ్ లో ఉన్నాను వివరాలు తనకు తెలియదని మీ క్లస్టర్ అధికారిని అడగాలని సూచిస్తాడని రైతులు తెలిపారు.

మండల అధికారైన ఆయన వద్ద ఎలాంటి సమాచారం లేకపోవడం ఏంటని రైతులు విమర్శిస్తున్నారు. మండల వ్యవసాయ అధికారి తీరుపై దృష్టిసారించి తగిన చర్యలు తీసు కోని తమకు అధికారులు అందుబాటులో ఉంటూ సే వలందించేలా చూడాలని విధంగా అధికారి ఉండాల ని రైతులు కోరుతున్నారు.

అందుబాటులో ఉండడం లేదు :

ముద్దం కృష్ణ, రైతు అక్కంపేట



మండల వ్యవసాయ అధికారి రైతులకు అందుబాటులో ఉండడంలేదని పంటల సాగుసమయంలో రైతులకు అవగాహన సదస్సులు పెట్టి పంటలపై తగిన సూచనలు సలహాలు ఇవ్వడం విస్మరించారని అన్నారు.

ఫర్టిజర్‌లపై పర్యవేక్షణ లేదు : ముష్కు మనోవర్ధన్, రైతు పెద్దాపూర్



ఏవో ప్రభుత్వపరంగా వస్తున్న వివిధ పథకాలను సరైన సమయంలో రైతులకు సమాచారం అందించడం లేదు. మండలంలోని ఫర్టిలైజర్ షాపులపై ఏఓ పర్యవేక్షణ లేకపోవడంతో మందుల దుకాణం వారు ఇష్టానుసారంగా అధిక ధరలకు ఎరువులు అమ్ముతు రైతులను దోచుకుంటున్నారు. ఉన్నత అధికారులు దృష్టి సారించి రైతులకు అన్ని విధాల ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు అందించే విధంగా చూడాలి.

ప్రజావాణి దరఖాస్తులను అధికారులు వెంటనే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ-సుబేదారి

ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేవిధంగా ఆయాశాఖల అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశపు హాల్ లో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, మహేందర్ జీ, ఇతర శాఖల అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన 60దరఖాస్తులను స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా వాణి దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి సమస్యలు పెండింగ్ లో ఉండకుండా చూసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివ రావు, మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ మేన శ్రీను, పరిశ్రమలశాఖ జిల్లా మేనేజర్ హరిప్రసాద్, మైనింగ్ విభాగం ఏడి నర్సిరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి మధురిమ, మెప్మా పీడీ భద్రునాయక్, ఇతర శాఖల ప్రభుత్వ అధికారులు , ప్రజలు పాల్గొన్నారు.

కేంద్రం కార్మిక వ్యతిరేక విధానాలు తిప్పికొట్టాలి



నవతెలంగాణ-కాజీపేట

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు రైల్వే రంగం పూర్తిగా దివాలా తీసే విధంగా ఉన్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్య అన్నారు. కా జీపేట రైల్వే స్టేషన్ వద్ద మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైల్వేకార్మికులకు విధానాలను నిరసిస్తూ సోమవారం రైల్వే కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు చుక్కయ్య, మండల పార్టీ నాయకులు హాజరై సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా చుక్కయ్య మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైల్వే కార్మిక వ్యతిరేక విధానాలు రైల్వే రంగాన్ని పూర్తిగాదివాలా తీసేలాఉన్నాయన్నారు.

1991లో మొదలు పెట్టిన ఎల్పీజీ విధానాల వల్ల రైల్వే రంగం తీవ్రంగా నష్టపోయిందని, దేశంలో 18 లక్షల మందికి ఉద్యోగ ఉపాధిని కల్పించేటువంటి అతిపెద్ద కార్మికుల సంస్థ రైల్వే, అట్టి సంస్థ ను పూర్తిగా దివాలా తీయించారని, రైల్వే రంగంలో కార్మికుల ఖాళీలను భర్తీ చేయకుండ, నూతన పెన్షన్ స్కీములు ప్రవేశపెట్టారన్నారు. రైల్వే రంగాన్ని ముక్కలు చేస్తూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని అవలంబిస్తున్నారని, రైల్వేకార్మికుల సంక్షేమ పథకాలన్నీ, ఉద్యోగ భద్రతను, ఒక్కొక్కటిగా తీసేస్తుందన్నారు, పర్మినెంట్ కార్మికులు చేయాల్సినటువంటి పనిని కాంట్రాక్టర్ సోర్సింగ్ అనే బానిసవ్యవస్థ ద్వారా కార్మికుల శ్రమ శక్తిని కేంద్ర ప్రభుత్వం దోచుకుంటుందన్నారు. ప్రపంచంలో ఐదవ ఆర్థిక శక్తిగా ఎదుగుతుందని గొప్పలు చెప్పుకుంటున్న ప్రధాని నరేంద్ర మోడీ ఇండియాలోని రైల్వే, ఎల్ఐసి, టెలికం తదితర రంగాలను, ప్రభుత్వ రంగ పరిశ్రమలు అన్నింటిని అతి చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని, రైల్వే రంగాన్ని ఆదాని లాంటి శక్తులకు కట్టబెడుతున్నారు. కేంద్రప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడానికి, కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలందరూ ఏకమై దేశాన్ని రక్షించుకోవాలన్నారు, అందుకు సిపిఎం కార్మిక వర్గానికి ఎల్లవేళలా అండదండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాజీపేట మండల కమిటీ సభ్యులు ఓరుగంటి సాంబయ్య, జంపాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దామోదర నర్సింహాను సన్మానించిన ప్రొఫెసర్ సమ్మయ్య



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల ప్రొఫెసర్, & ఫార్మర్ ప్రిన్సిపాల్ అండ్ హెడ్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్పర్సన్, అంబేద్కర్ సెంటర్ డైరెక్టర్ సమ్మయ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సమ్మయ్య దామోదర్ రాజనర్సింహ కాకతీయ యూనివర్సిటీ లోని ఫార్మసీ కళాశాలలో సన్మానం కొరకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మనీష్, దేవ రశెట్టి రజిత తదితరులు పాల్గొన్నారు.

'నవతెలంగాణ'లో ప్రతి అక్షరం ప్రజల కోసం



నవతెలంగాణ-వేలేరు

ప్రతి అక్షరం ప్రజల కోసం అవసరమయ్యే విధంగా ప్రజా సమస్యలను ప్రభుత్వానికి అధికారులకు తెలియజేయడంలో పత్రికలు కషి చేయాలని, ఆ దిశగా 'నవతెలంగాణ' దినపత్రిక పనిచేస్తుందని వేలేరు ఎస్ఐ డి.హరిత సోమవారం అన్నారు. 'నవ తెలంగాణ' 2024 క్యాలెండర్‌ను మండల కేంద్రంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సమాజంలో మీడియా పాత్రకీలకమని సమాజ అభివద్ధి కషి చేసే విధంగా పత్రికలు పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వేలేరు ఏఎస్ఐ భీమారెడ్డి, పోలీస్ సిబ్బంది, నాయకులు చంద్రమౌళి, నవ తెలంగాణ విలేకరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధికి ఆధార్ అనుసంధానం ఉపసంహరించుకోవాలి



నవతెలంగాణ-హన్మకొండ

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ కూలీలకు శాపంగా మారిన ఆధార్ అనుసంధానాన్ని ఉపసంహరించుకోవాలని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. సోమవారం నాడు హనుమకొండలో భారత రాజ్యాంగ హక్కులను, ఉపాధి హామీ కూలీల హక్కులను కా పాడుకోవాలని కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరి గింది. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ రెండుసార్లు ఫొటో పద్ధతి, ఆధార్ సీడింగ్, ఆలస్యపు వేతనాలను సకాలంలో కూలీలకు అందించాలన్నారు. ఉపాధిహామీ పథకాన్నిహక్కుగా అమలు చేయకుండా చట్టాన్నికి విరుద్ధంగా అనేక కొత్త నిబంధనలను అమలులోకి తీసుకవస్తు కూలీల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. తెలంగాణలో 82,23,310 ఉపాధి హమి కూలీలు వుండగా డిసెంబర్ నాటికి కేవలం 64,18,955 మంది కూలీల అధార్ అనుసంధానం జరిగిందని మిగతా 18, 04,355 మంది కూలీల అధార్ అనుసంధానం జరగలేదన్నారు. బ్యాంకు ఖాతాలకు అధార్ అనుసంధానం చేయడంలో విఫలమైన కేంద్రం గడువుల పేరుతో కాలయాపన చేసి అనుసంధానం చేసుకోలేదనె నెపాన్ని కూలీల పై నెట్టి పనులు కల్పించకుండా తప్పించుకునేందుకే కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. జాబ్‌కార్డ్, అధార్‌కార్డు అనుసంధానం కూలీల కు శాపంగా మారిందన్నారు.అధార్ అనుసంధానం లేని కూలీలకు పనులు కల్పించకపోవడ తగదన్నారు. ఆధార్ అనుసంధానానికి మరింత గడువు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలోడిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్, అసైన్డ్‌భూమి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు న్యాయవాది కలకోటి మహెందర్, డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, రాజు, కృష్ణ పాల్గొన్నారు.

మీడియా పాయింట్లకు ప్రెస్‌క్లబ్ ఆర్థిక సహాయం



నవతెలంగాణ-హన్మకొండ

గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ పరిధిలోని కాజీపేట, హసన్ పర్తి మీడియా పాయింట్ లకు ఆర్థిక సాయం అందజేసే కార్యక్రమం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. కాజీపేట మీడియా పాయింట్ అధ్యక్షుడు రాజేందర్ , ప్రధాన కార్యదర్శి రవికుమార్, హసన్‌పర్తి మీడియా పాయింట్ అధ్యక్షుడు కిషోర్, ప్రధాన కార్యదర్శి బాబు కు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వేముల నాగరాజు మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీ మేరకు కాజీపేట, హసన్ పర్తి మీడియా పాయింట్ ల నిర్వహణ కోసం నెలకు రూ.10వేల ఆర్థిక సాయం ప్రెస్‌క్లబ్ నుంచి ఇస్తున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే మీడియా పాయింట్ లకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కమిటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ వైస్ ప్రెసిడెంట్‌లు గోకారపుశ్యాం, అల్లం రాజేష్ వర్మ, జాయింట్ సెక్రటరీలు సంపెట సుధాకర్, వలిశెట్టి సుధాకర్,ఈసీ మెంబర్లు, సంజీవ్ , దిలీప్ , దొమ్మటి శ్రీకాంత్, మంచాలరాజు, కాజీపేట,హసన్‌పర్తి మీడియాపాయింట్ అధ్యక్ష, కార్యదర్శులు రాజేందర్, రవి, వైస్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, కోశాధికారి రవీందర్ పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నకు టీఎన్‌జీఓస్ సన్మానం

నవతెలంగాణ-సుబేదారి



టీఎన్జీఓస్ భవన్ కు విచ్చేసిన ప్రముఖ జర్నలిస్ట్ తీన్మార్ మల్లన్నను హనుమకొండ జిల్లా టీఎన్‌జీఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ అధ్వర్యంలో టీఎన్‌జీఓస్ నేతలు ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ క్యూన్యూస్ ఛానెల్ ద్వారా, వ్యక్తిగతంగా కూడా తన దృష్టికి తీసుకువచ్చిన ఉద్యోగుల సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దష్టికి ఎప్పటికప్పుడు తీసుకు వెళ్లి పరిష్కారం కోసం అనునిత్యం కృషిచేస్తానని అన్నారు. ఉద్యోగులకు అనునిత్యం అందుబాటులో ఉంటానని అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం కషి చేస్తానని పేర్కొన్న మల్లన్నకు ఉద్యోగుల పక్షాన అభినందనలు మరియు కతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మల్లనతో పాటు విచ్చేసిన క్యూ న్యూస్ ఛానెల్ జర్నలిస్టులు సుదర్శన్ మరియు రజనీకాంత్ లను కూడా సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్,కోశాధికారి పనికెల రాజేష్,కేంద్ర సంఘం నాయకులు శ్యామ్ సుందర్, భూక్యా రామునాయక్, మొయిస్, లక్ష్మీప్రసాద్, జిల్లా నేతలు సలీం, రాజమౌళి,సురేష్,రాజేష్ ఖన్నా, భరత్, అనూప్, ప్రణయ్, హరినాథ్, రాజేశ్వర్ రెడ్డి, భగవాన్ రెడ్డి, మల్లేశం, నవీన్, శ్రీనివాస్, ఉదయ్ భాస్కర్, దాస్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు ఎస్సై సస్పెండ్

నవతెలంగాణ-ఐనవోలు



గంజాయి కేసులో ఎన్డిపిఎస్ గైడ్‌లైన్స్‌అను సరించి దర్యాప్తు చేపట్టకుండా విధుల్లో అలస త్వం ప్రదర్శించినందుకు ఐనవోలు ఎస్ఐ వి.నవీన్ కుమార్ ను సస్పెండ్ చేస్తూ సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా ఉత్తర్వులు జారీ చేసారు. అలాగే ప్రస్తుతం వీఆర్‌లో వున్న జి.అనిల్ కుమార్‌ను ఐనవోలు నూతన ఎస్ఐ నియమిస్తూ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

గుడిసెవాసులకు ఇళ్ల స్థలాల పట్టాలివ్వాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రి బిక్షపతి

నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని ఓబులాపూర్ గ్రామ శివారులో ఉన్న ప్రభుత్వ భూమిలో వందలాది మంది పేదలు ఇళ్ల స్థలాల కోసం గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జిల్లా వ్యాప్తంగా సిపిఐ పార్టీ భూపోరాటం ద్వారా వేలాది మంది ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వానికి మొర పెట్టుకున్న పట్టించుకోకపోవడంతో తీవ్ర నిర్లక్ష్యం చేయడం వల్ల పేదల తమ బాధను ఆవేదనను వ్యక్తం చేస్తున్నారని కర్రీ బిక్షపతి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల ఇల్లు కట్టిస్తామని చెప్పడం సంతోషకరమైన విషయం అని రాష్ట్ర ప్రభుత్వ వెంటనే పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని అదేస్థలంలో వారికి ఇండ్లను కట్టించి ఇవ్వాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కొట్టపాక రవి, సిపిఐ మండల పార్టీ కార్యదర్శి అమ్మి సాంబయ్య, కార్యదర్శులు దండు భాస్కర్, ఎడ్ల మంజుల, కోశాధికారి దేవేందర్, శివ, కాలనీవాసులుపాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని హిమ్మత్‌నగర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో రోటరీక్లబ్ ఆఫ్ వరంగల్ అధ్యక్షులు మామిడాల రమేష్ బాబు, సెక్రెటరీ బండి మన్మోహన్ రెడ్డి, సర్వీస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ముస్కు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ సర్పంచ్ తాటికాయల అశోక్ సోమవారం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ వారు స్టడీ మెటీరియల్ అందజేయడం అభినందనీయమని, విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకొని ఉత్తమఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఎంపీటీసీ యార నీలమ్మ సోమిరెడ్డి, ముస్కు తిరుమల్ రెడ్డి మాట్లాడుతూ అత్యధిక సాధించిన విద్యార్థులకు 1000 రూపాయల నగదు బహుమతి అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి యార మంజుల, హెచ్ఎమ్. కుమార్, ఉపాధ్యాయులు వసంత, వెంకటస్వామి, లక్ష్మణ్, సలాఉద్దీన్, సుమలత, వేణుగోపాల్, శ్రీనాథ్, మాధవి పాల్గొన్నారు.

రఘునాథపల్లి నూతన సర్పంచ్‌గా యాద రాములు



నవతెలంగాణ-రఘునాథపల్లి

రఘునాథపల్లి గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా యాద రాములు సోమవారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఇంతకు ముందు ఉన్న సర్పంచ్ పోకల శివకుమార్‌ను గతంలో సస్పెండ్ చేశారు. గ్రామ కార్యదర్శి కవిత సర్పంచ్ రాములకు పదవీ బాధ్యతలు అప్పగించారు. రాములు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటానని, ప్రజలకు నిరంతరం సేవలు అందజేస్తానని తెలిపారు.



ప్రజాపాలన వివరాలు త్వరితగతిన కంప్యూటరీణ చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన (6) ఆరు గ్యారెంటీల దరఖాస్తులను త్వరితగతిన కంప్యూటర్ చేయాలని జిల్లా కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు. దరఖాస్తుల వివరాలను కంప్యూటరీకరణ చేస్తున్న స్థానిక సీజేఐటి సెంటర్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభ్యర్థులు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న డాటాను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆన్లైన్ ప్రక్రియ ద్వారా స్పష్టమైన సమాచారాన్ని కంప్యూటరీకరణ చేయుటకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాపాలన ప్రత్యేక అధికారులు వినోద్ కుమార్, ఆయా శాఖల జిల్లా అధికారులు రోజా రాణి, కేఆర్ లత, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే వీరేశంను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

నవతెలంగాణ-లింగాలఘనపురం

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను వారి స్వగృహంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఎస్ఎఫ్ నాయకుల బృందం సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పలు అంశాలను చర్చిస్తూ మాదిగల ఆకాంక్షలు నెరవేర్చేలా కృషి చేయాలని వినతిపత్రం అందజేశారు. స్పందిచంన ఎమ్మెల్యే నా కర్తవ్యాన్ని నేను నెరవేరుస్తానని, నావంతు కృషిని చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘాల నాయకులు గోవిందు నరేష్ మాదిగ, రాగల్ల ఉపేందర్ మాదిగ, కడార్ల నవీన్ చారి, కొమ్ము శేఖర్ మాదిగ, బొడ సునీల్ మాదిగ, శ్రీశైలం మాదిగ, మేడి శంకర్ మాదిగ, బకరం శ్రీనివాస్ మాదిగ, కోమిరే స్వామి మాదిగ, మాచర్ల సైదులు మాదిగ, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.



అంధులు చాలా గొప్పవారు : అదనపు కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

మనోనేత్రంతో చూసి అంధులు చాలా గొప్పవారు అని వారికి మామూలు వ్యక్తుల కంటే చాలా విషయాలు అవగాహన ఉంటుందని అదనపు కలెక్టర్ సుహాసిని అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని మొదటి అంతస్తు మినీ సమావేశ మందిరంలో మహిళా,శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెవెన్యూ శాఖ అదనపు కలెక్టర్ సుహాసిని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంధులకు మనోనేత్రంతో చూసే అవకాశం ఉంటుందని చెప్పారు. దివ్యాంగులకు లభించే సౌకర్యాలు, సమస్యలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి, డిఎంహెచ్వో ప్రశాంత్, డిఆర్డిఎ డిఎం వినీత, కార్తీక్, మహేందర్, శ్రీనివాస్, తెలంగాణ అంధుల కమిటీ ప్రెసిడెంట్ కుమార్, ఉదయ్‌కిరణ్ సభ్యులకు సన్మానం చేశారు.



విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

- వైస్ ఎంపీపీ సుధీర్ రెడ్డి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను అందిపుచ్చుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని వైస్ ఎంపిపి చల్లా సుధీర్ రెడ్డి ఆకాంక్షించారు. సోమవారం మండలంలోని తాటికొండ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ ద్వారా మంజూరైన సైన్స్ ల్యాబ్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు, ఎస్ఎంసి చైర్మన్ యుగేందర్, ప్రధానోపాద్యాయులు రాజేందర్, వార్డు సభ్యులు బర్మ రాజయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సాహిత్య అవార్డుకు సతీష్ ఎంపిక

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



డివిజన్ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలిపాక సతీష్ సాహిత్య రత్న జాతీయ అవార్డుకు ఎంపికైనట్లు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ తెలిపారు. ఏటా బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో కృషిచేసిన ప్రముఖులకు అవార్డులు ప్రధానం చేస్తుండగా, 2023 సంవత్సరానికిగాను సామాజిక సేవా రంగంలో విశేష కృషిని చూపినందుకు సతీష్ అవార్డుకు ఎంపిక చేశామన్నారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లోని జాతీయకార్యాలయంలో ఆహ్వాన పత్రిక అందించారు.ఫిబ్రవరి11న తిరుపతిలో అవార్డును ప్రధానం చేయనున్నట్లు పేర్కొన్నారు.

సతీష్ మాట్లాడుతూ తనను సాహిత్య రత్న అవార్డుకు ఎంపిక చేసిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గౌతం, కోఆర్డినేటర్ విష్ణు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, కమిటీ అధ్యక్షులు తాటికంటి ఐలయ్య, డా. విజయ లలిత, నాయి బ్రాహ్మణ రాష్ట్ర ఉపాధ్యక్షులు సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఉన్నత స్థాయికి ఎదగాలి : ఎమ్మెల్యే శ్రీహరి







నవతెలంగాణ-రఘునాథపల్లి

గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదగాలని, ప్రతీ ఒక్కరూ ప్రగతిలో రాణించాలని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్‌ముదిరాజ్ అన్నారు. సోమవారం మండలంలోని మండలిగూడెం గ్రామంలో ముదిరాజు మహిళలకు ముద్ర బ్యాంకులోన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు కావాల్సిన రుణాలను అందిస్తూ వారికి ఉపాధిని కల్పిస్తున్న బ్యాంకు సేవలను అభినందించారు. రాబోయే రోజుల్లో మహిళలకు లబ్ధి జరిగే విధంగా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహిళలకు కమిటీ హాల్ మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రకటించారు. ముదిరాజ్ కళాకారుల కృష్ణ బృందం ఆరోగ్యంపై డాక్టర్ బిక్షపతి నిర్వహించిన చిత్రం ప్రజలను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉత్తర ఉమారాణి సత్యనారాయణ, మాచర్ల బిక్షపతి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మారుజోడు రాంబాబు, వై.కుమార్ గౌడ్, మల్కాపురం లక్ష్మయ్య గౌడ్, తీగల కరుణాకర్, రవి, సునీత, బీరు మధు,గూడ కిరణ్, మండలాధ్యక్షులు వారాల రమేష్ యాదవ్, వడ్లకొండ శివప్రసాద్, బంధ కుమార్, శ్రవణ్ కుమార్, సంఘం నాయకులు కట్ల సదానందం పాల్గొన్నారు.

కబడ్డీ క్రీడల పోస్టర్ ఆవిష్కరణ

స్టేషన్‌ఘనపూర్ : నియోజకవర్గ పరిధిలోని చాగల్లు గ్రామంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడోత్సవాల పోస్టర్‌ను స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సోమవారం ఆవిష్కరించారు. ఈ నెల 12నుంచి జరిగే ఈక్రీడల్లో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి 60వేలు, రెండో బహుమతి 40వేలు, మూడో బహుమతి 30 వేలు, నాల్గవ బహుమతి 20వేలు, ఐదవ బహుమతి 15వేలు,6వ బహుమతి 10 వేల రూపాయలు అందించనున్నట్లు తెలిపారు. వివరాలకు 99686807, 9701949689, 9010255898, 9963863436, 9966638001 నెంబర్లను సంప్రదించాలని సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోగుల సారంగపాణి సూచించారు. ఈ కార్యక్రమంలో స్వాగత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కూన రాజు, సభ్యులు రమేష్, శ్రీకాంత్, అనిల్, ప్రజేష్,యాకయ్య, పాషా,ఇమ్రాన్, పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు కడియం పరామర్శ

మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన కడియం యువసేన సోషల్ మీడియా ఇంచార్జీ మేకల శ్రీకాంత్ తండ్రి మేకల కొమురయ్య, అదేవిధంగా గుర్రపు రాజమ్మ అనారోగ్యంతో మరణించగా సోమవారం ఎమ్మెల్యే శ్రీహరి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి చల్లా సుధీర్ రెడ్డి, జిల్లా నాయకులు రాపోలు మధుసూదన్ రెడ్డి, మారుజోడు రాంబాబు, సాదం రాజు, ఉపసర్పంచ్ రాములు, సంపత్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంక్షేమ నిధి ఏర్పాటు అభినందనీయం

- జిల్లా గోపా వ్యవస్థాపక అధ్యక్షులు కన్నా పరుశరాములు

నవతెలంగాణ-జనగామ

అవసరార్థులైన గౌడ విద్యార్థుల ప్రోత్సాహం కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేయడం అభినందనీయమని జనగామ జిల్లా గోపా వ్యవస్థాపక అధ్యక్షులు, లయన్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ కన్న పరశురాములు అన్నారు. సోమవారం జరిగిన కౌండిన్య పరపతి సంఘం (గౌడ్స్) 9వ వార్షికోత్సవ వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సంఘం అధ్యక్షుడు కుర్రెముల యాదగిరిగౌడ్ అధ్యక్షతన ఉదయం జనగామలో జరుపుకొని సాయంత్రం మేడారంలో ముగించిన ఈ కార్యక్రమంలో కన్నా మాట్లాడుతూ సంఘం అధ్యక్షుడు యాదగిరి నాయకత్వం ప్రతిభా పాటవాలను కొనియాడారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న గౌడ బంధువు, పెద్ది వసంత మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ గౌడబిడ్డలలో ఎన్ని శక్తి యుక్తులు ఉన్న ఎంతటి గుండె ధైర్యం ఆత్మస్థైర్యం ఉన్న ఆర్థికంగా బలోపేతం కాకపోతే రాజకీయ రంగంలో వెనుకబడడం ఖాయం అందుకే ఆర్థిక పరిపుష్టి సాధించడం అతిముఖ్యమన్నారు. అందుకోసం పరపతి సంఘాల పరపతి అద్వితీయం అన్నారు. ఈ సందర్భంగా సంక్షేమ నిధికి పెద్ది వెంకట్ నారాయణ గౌడ్ గారు 50 వేల విరాళం నగదు రూపంలో ఇచ్చినందుకు ఆయనను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు కుర్రెముల యాదగిరి గౌడ్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం పది, ఇంటర్‌లో మెరిట్ సాధించిన పేద గౌడ విద్యార్థులకు అవార్డులు అందించి ప్రోత్సహిస్తామనిన్నారు. గోపా జిల్లా అధ్యక్షుడు మేకపోతుల ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ బహుజన పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని జనగామ చౌరస్తాలో ప్రభుత్వ పరంగా ప్రతిష్టించాలని, జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న జనగామ జిల్లాగా పేరు పెట్టాలని నిర్ణయించినందున సత్వరమే జీవో విడుదల చేయాలని, గౌడ కమ్యూనిటీ హాల్‌ని జనగామ జిల్లా కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో కౌండిన్య పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి అంబటి రాజయ్య గౌడ్, కోశాధికారి దూడల రమేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు వి.విజయ్ కుమార్ గౌడ్, ఆర్గనైజర్స్ మాచర్ల ప్రభాకర్ గౌడ్, బత్తిని కుమార్ గౌడ్ బాల్నే విద్యాసాగర్ గౌడ్, చెరుకు మల్లేష్ గౌడ్, కుర్రెముల మాధవి గౌడ్, దూడల శోభారాణి గౌడ్, బిక్కి అలివేలుమంగ గౌడ్, బైరగోని శ్రీనివాస్ గౌడ్, టి.రాంచంద్రం గౌడ్, లక్ష్మయ్య గౌడ్, మూల శ్రీనివాస్ గౌడ్, పాముకుంట్ల సుధాకర్ గౌడ్, దూడల రాజసంపత్ గౌడ్, గోపగోని శ్రవణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే మందుల సామెల్

నవతెలంగాణ-కొడకండ్ల

ఉమ్మడి నల్లగొండ జిల్లా రైతాంగానికి ఖరీఫ్‌లో వ్యవసాయం సాగు చేసేందుకు ఎస్సారెస్పీ ద్వారా సాగునీరు అందించేందుకు మండల కేంద్రంలోని బయ్యన్న వాగు రిజర్వాయర్ గేట్లను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ఎత్తి సాగునీరును కిందికి విడుదల చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా అమలు చేయడం జరుగుతుందని, ఇప్పటికే ఇచ్చిన గ్యారంటీలో రెండిటిని అమలు చేయడం జరిగిందని త్వరలోనే ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య, కాంగ్రెస్ నాయకులు, ఎస్సారెస్పీ అధికారులు పాల్గొన్నారు.



వీధి కుక్కల స్వైర వ్యవహారం

- పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో కుక్కలు స్వైర విహారం చేస్తూ చిన్న పిల్లల్ని ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని అక్కడక్కడ కుక్క కాటుకు గురైన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కుక్కలను నియంత్రించడంలో ప్రజాప్రతినిధులు అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, సంబంధిత అధికారులు స్పందించి కుక్కల స్వైరవిహారం నుండి ప్రజలకు విముక్తి చేయాలంటున్నారు. రాత్రి వేళల్లో ప్రజలు బహిర్భూమి కోసం బయటికి వెళినా, బైక్ పై నుండి పోతున్నా కుక్కలు వెంబడిస్తూ పడి భయాందోళనలకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని మండల కేంద్రంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కుక్కలను నియంత్రించాలని కోరారు.

అయోధ్య రాముని అక్షితల పంపిణీ

నవతెలంగాణ-జఫర్‌గడ్

అయోధ్య రాముని అక్షితలను శ్రీరామ భక్తులు సోమవారం మండల కేంద్రంలో మంగళవాయిద్యాల నడుమ ఇంటింటికి పంపిణీ చేశారు. గృహిణులు శ్రీరామ భక్తులకు మంగళహారతులతో స్వాగతం పలికి ఈ పూజాక్షితలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అన్నెబోయిన బిక్షపతి, అంచూరి యుగంధర్, ఇమ్మడి అశోక్, దాంశెట్టి రామయ్య, గండె సోమన్న, బెలిదె హరిశంకర్, అంచూరి కమల, ఇమ్మడి మాధవి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు మైనార్టీ విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ విద్యార్థులు 49వ జూనియర్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ పోతు అనిల్ బాబు తెలిపారు. ఈ మేరకు ఎంపికైన విద్యార్థులను సోమవారం కళాశాలఆవరణలో కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలకు చెందినఎంపీసీ విద్యార్థులు జే.సిద్ధార్థ,రిషిత్‌లు ఇటీవలజనగామ, మహబూబాబాద్ జిల్లా కేంద్రాలలో నిర్వహించిన పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. వీరు ఈ నెల 11 నుండి 18 వరకు గజ్వేల్‌లో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎస్.డి. ఇస్మాయిల్, పిడి రాజుతోపాటు అధ్యాపక బృందం అభినందించారు.



విద్యుత్ షాక్‌తో మిషన్ భగీరథ కార్మికుడు మృతి

జేసీబీ ఆపరేటర్ నిర్లక్ష్యం - ఎన్సీసీ అధికారుల పర్యవేక్షణ లోపం

నవతెలంగాణ-పాలకుర్తి



విద్యుదఘాతంతో మిషన్ భగీరథ కార్మికుడు మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని కోతులాబాద్‌లో చోటుచేసుకుంది. స్థానికులతో పాటు మిషన్ భగీరథ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం కోతులబాద్‌లో మిషన్ భగీరథ ప్రధాన పైపులైను లీకేజీ కావడంతో ప్రధాన పైపులైను మరమ్మత్తుల కోసం పని చేస్తున్న స్టేషన్ఘన్పూర్ మండలంలోని ఎన్సిసి బృందం జెసిబి సహాయంతో మర మ్మతు పనులు చేస్తున్నారని తెలిపారు. మరమ్మతులకు విద్యుత్ అవసరం ఉండగా విద్యుత్ శాఖ అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా విద్యుత్ ఉపయోగించుకున్నారని తెలిపారు. ఎన్సిసి ప్రధాన పైపులైను లెవన్ కేవీ విద్యుత్ స్తంభానికి ప్రతి సమీపంలో ఉండటంతో జెసిబి ఆపరేటర్ నిర్లక్ష్యంతో బొక్కెన లెవెన్ కె.వివిద్యుత్ వైర్లకు తగలడంతో మిషన్‌భగీరథ కార్మికుడు అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మిషన్ భగీరథ పైపులైన్ మరమ్మతు పనులు ఎన్సిసిఅధికారుల పర్యవేక్షణలో జరగాల్సి ఉండగా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఈ ప్రమాదం జరిగిందనే అనుమానాలు ఉన్నాయి. మృతుడు స్టేషన్‌ఘన్పూర్ మండలంలోని వీడికొండ గ్రామానికి చెందిన సాంబరాజు అని మిషన్ భగీరథ అధికారులు తెలిపారు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు సంతానం ఉన్నారు. మిషన్ భగీరథలో కూలీ పనులు చేస్తున్న సాంబరాజు జెసిబి ఆపరేటర్ నిర్లక్ష్యంతో నిండు ప్రాణాలు గాలిలో కలిశాయని స్థానికులు కన్నీరు మున్నీరయ్యారు. ఈ విషయంపై పోలీసులను వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు రాలేదని తెలిపారు.

సమ్మక్క-సారలమ్మ జాతర చైర్మన్‌గా హుస్సేన్ నాయక్ ఎన్నిక

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



చిల్పూర్ మండలం ఫతేపూర్-గార్లగడ్డ తండా గ్రామపంచాయతీలు సంయుక్తంగా నిర్వహించే మల్లన్న గండి సమ్మక్క సారలమ్మ జాతర చైర్మన్‌గా బానోతు హుస్సేన్ నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ చైర్మన్‌గా భూక్య మోహన్, భీమగోని రాజును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బానోత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ ప్రజలందరిని కలుపుకొని జాతర విజయవంతానికి కృషి చేస్తానన్నారు. అవకాశం కల్పించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. జాతరలో పెద్దతీర్థం (మద్యం), కోళ్లు, బంగారం (బెల్లం), కొబ్బరికాయలు వేలం పాటల నిర్వహించారు. పెద్ద తీర్థం (మద్యం)కు 2,62,000, కోళ్లకు 2,07,000, కొబ్బరికాయలు, బంగారం (బెల్లం) 54,000 మొత్తం వేలం పాటల ద్వారా వచ్చే ఆదాయం 5,23,000 రావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫతేపూర్ గ్రామ సర్పంచ్ బానోత్ రూప్లా నాయక్, సమ్మక్క సారాలమ్మ జాతర కమిటీ చైర్మన్ బానోతు హుస్సేన్ నాయక్, పిఏసిఎస్ డైరెక్టర్ గుగులోత్ ఉమ్లా నాయక్, మాజీ సర్పంచ్ బానోత్ రామ్ లాల్, మాజీ ఎంపీటీసీ ధరావత్ రవి, నాయకులు గుగులోత్ మోహన్, గద్ద అనిల్, గూగులోత్ బిక్షపతి, బానోత్ వెంకట్రాం, గుగులోతు నారాయణ, మున్నా, జి శంకరయ్య, వంశీ కృష్ణ, భూక్య సంజీవ, కుమార్, వంశీ, వీరన్న, మెండు రాజయ్య, కొడపర్తి రవి, బట్టు శ్రీను, బాలరాజు, కొమ్రు, చిట్టిపోలు చంద్రమౌళి, వెంకటేష్, వేల్పుల గట్టుమల్లు, భాస్క ర్, కనకచారి, సేవ్, హీరామాన్, రాజు, మోతిలాల్, రమేష్, మోహన్ పాల్గొన్నారు.



యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి : డీసీపీ సీతారాం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని డీసీపీ సీతారాం సూచించారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారన్నారు. కళాశాలలు, ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ సేవిస్తున్నా, విక్రయిస్తున్నా ఆ సమాచారం తమకు అందిస్తే చర్యలు తీసుకుంటామని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపి శ్రీనివాస రావు, సీఐ రాజు, ఎస్సై నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

- టీయస్ పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట

పిఆర్‌టియు టియస్ బచ్చన్నపేట మండల శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర-2024 క్యాలెండర్ యంఆర్ఓ విశాలాక్షి, యంపిడిఓ రఘురామ కృష్ణంరాజు, యంఎస్ఓ డివియల్‌యస్ మూర్తి, ఐ.వెంకట్ రెడ్డి (యంఎస్ఓ నర్మెట్ట), పిఆర్‌టియు టియస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భముగా నూకల ఎల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, గ్రామీణ ప్రాంతాలలో బడుగు, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించుటకు ప్రతీ ఒక్కరు కృషి చేయలన్నారు.

ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టియస్ మండల శాఖ అధ్యక్షులు బొంపల్లి సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఈరగాని సంతోష్ కుమార్, రాష్ట్ర భాధ్యులు గట్టు రామచంద్రం, ఎం.ప్రభాకర్, పి.సుధాకర్, మండల బాధ్యులు నిమ్మరాం రెడ్డి, నరేంద్ర చారి, బాలు, నరసింహులు, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు వాటర్ ఫ్రీజర్ బహుకరణ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ పాఠశాలలో కీ.శే మల్లయ్య జ్ఞాపకర్థం ఏర్పాటు చేసిన వాటర్ ఫ్రీజర్‌ను ఏఎస్పీ జోగుల చెన్నయ్య సోమవారం వాటర్ ఫ్రీజర్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి దాతలు ముందుకు రావడం అభినందనీయమని, ఉత్తమ ఫలితాలు సాధించినమొదటి ముగ్గురు విద్యార్థులకు బహుమతి ప్రధానం తానే స్వయంగా అంజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రాజు, దాతలు అంబటి లక్ష్మమ్మ సుధాకర్, సంతోష్, కోడలు కృష్ణవేణి, సర్పంచ్ బట్టు శీను, ఎస్ఎంసి చైర్మన్ దొంగలువాయి శ్రీనివాస్, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గిరిజనలకు అండగా కోదండ రామాలయం

నవతెలంగాణ-గంగారం



మండలంలోని కోమట్లా గూడెం గ్రామంలో నెలకొల్పిన శ్రీ కోదండ రామాలయం సేవ కమిటీ ఆధ్వర్యంలో కోమట్ల గూడెం గ్రామానికి చెందిన కొండూరి సురేష్‌కు బ్యాటరీతో నడిచే వీల్ రిక్షాను, పెద్దపెల్ల పురం గ్రామానికి చెందిన వంగపండ్ల రజిత, జంగాలపల్లి గ్రామానికి చెందిన నాగేశ్వరరావులకు వినికిడి యంత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఈసం రామ సురేష్, సేవా సమితి వైస్ చైర్మన్ ప్రతాపని శ్రీకాంత్, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ పల్లె సురేష్ లక్ష్మయ్య, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్యానికి మేలు ఆర్గానిక్ ఉత్పత్తులు : ఎమ్మెల్యే

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా మంచి ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు తయారు చేసుకోవచ్చని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీ నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని కేసముద్రం ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారి ఉత్పత్తులను ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, సంస్థ చైర్మన్ సొల్లేటి జైపాల్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కొవ్వు పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం వలన మానవులకు దీర్ఘకాలిక వ్యాధులు, గుండెపోటు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని, ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఆర్గానిక్ ఉత్పత్తుల ద్వారా మనుషుల ఆయుష్ పెంచుకోవచ్చని ఆర్గానిక్ ఉత్పత్తుల ద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ అధికారి శ్యాం కుమార్, సంస్థ డైరెక్టర్ సంకు శ్రీపాల్ రెడ్డి, పొదిల నరసింహారెడ్డి, గండి శ్రీనివాస్, జూకంటి కుమారస్వామి, బండి రమేష్, బండి శ్రీనివాస్, సంస్థ సీఈవో సంతోష్ కుమార్, రైతులు శాగంటి శ్రీనివాస్, మెట్టు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా వైద్యాధికారి డాక్టర్ అంబరీష్

నవతెలంగాణ-నెల్లికుదురు



ప్రభుత్వాలు ఉచితంగా వైద్య ఆరోగ్య సేవలను నిర్వహిస్తున్నారని వాటిని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ అంబరీష్, సిఎంఓ, డిజిహెచ్ఎస్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డాక్టర్ పుర్ణమి అన్నారు. మండలంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా రత్తి రామ్ తండా హనుమాన్‌నగర్ తండా గ్రామపంచాయతీలో సోమవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, అసంక్రమిత వ్యాధులు, అధిక రక్తపోటు, షుగర్ వ్యాధి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, సికిల్ సెల్ ఎనీమియా నిర్ధారణ పరీక్షలు, అప్పుడే పుట్టిన బిడ్డ దగ్గర నుండి ఐదు సంవత్సరాలు పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించుట గూర్చి, సంకల్ప యాత్ర వెహికల్ ద్వారా, జిల్లాలోని మండలాలలో, గ్రామపంచాయతీ వారిగా, ప్రతిరోజు ఈ అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ మురళీధర్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ, ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ వెంకన్న,సిహెచ్ఓ శాంతమ్మ, వెంకటేశ్వర్లు, సూపర్వైజర్లు శ్రీనివాస్, రవి, ఏఎన్ఎంలు కె.రమ, భూలక్ష్మి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు

ఎస్ఐని కలిసిన యాదవ సంఘం నాయకులు

నవతెలంగాణ-గార్ల



స్థానిక రక్షకభట నిలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై జీనత్ కుమార్‌ను తెలంగాణ యాదవ సంఘం అధ్వర్యంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలవతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కులాలు, మతాలు, పార్టీలకతీతంగా విధులు నిర్వహిస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజు యాదవ్, జిల్లా గౌరవ సలహాదారులు మీగడ శ్రీనివాస యాదవ్, మండలాధ్యక్షులు గోళ్ళగణేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి నవీన్ యాదవ్, జడ శ్రీను యాదవ్, నవీన్ యాదవ్, దుర్గారావు, శేషు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అల్పాహారం అందించిన దాతలకు కృతజ్ఞతలు

- మునిగిలవీడు గ్రామ సర్పంచ్ నల్లని నవీన్ రావు

నవతెలంగాణ-నెల్లికుదురు



మునిగలవీడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేకత తరగతులు నిర్వహిస్తున్న సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు సాయంకాల అల్పాహారం అందించడానికి దాతలుగా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ కనుకుల క్రాంతి కిరణ్, మరింగంటి తిరుమలచార్యులు ముందుకు వచ్చి వారు విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడుతున్నందుకు మా గ్రామస్తులు తరపున గ్రామ సర్పంచ్ నల్లని నవీన్ రావుమ సోమవారం కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కిరణ్, తిరుమలాచార్యులు ముందుకు వచ్చి వారి స్వంత ఖర్చులతో ఈరోజు నుండి 2 నెలల పాటు సాయంకాల అల్పాహారం అందిస్తామని తెలపడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్ష వ్యక్తం చేశారు. స్థానిక ఎస్ఐ కే.క్రాంతి కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పాఠాలు బోధించిన గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువాలని, ప్రతీ సబ్జెక్టులో 10/10 సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకుడు నల్లని పాపారావు, యూత్ జిల్లా నాయకుడు నల్లాని ప్రవీణ్ రావు, వినోద్ సీతారాములు, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వప్న ,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలకే గుర్తింపు దక్కాలి

- కాంగ్రెస్ నాయకుడు గుగులోతు దస్రు నాయక్

నవతెలంగాణ-మరిపెడ

డోర్నకల్ నియోజకవర్గంలో కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలకు గుర్తింపు దక్కాలని మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుగులోతు దశ్రు నాయక్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక అన్ని నియోజకవర్గాల్లో, మండలాల్లో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయన్నారు. ఇన్ని సంవత్సరాలు అధికారంలో ఉండి కాంగ్రెస్ కార్యకర్తలను నాయకులను వేధించిన బీఆర్ఎస్ లీడర్లను దయచేసి పార్టీలోకి ఆహ్వానించొద్దని కాంగ్రెస్ నాయకులు కోరుకుంటున్నారని తెలిపారు. 10 సంవత్సరాల నుండి అధికార పార్టీతో అనేక సందర్భాల్లో అనేక విషయాల్లో విభేదిస్తూ కొట్లాడుతూ వచ్చామన్నారు. ఎంత కష్టం వచ్చినా ఎలాంటి నిర్బంధాలు ఎదురైన సందర్భంలో అయినా కాంగ్రెస్ ఎజెండాను ముందు పెడుతూ ప్రతిపక్షంలో ఉంటూ ప్రజల పక్షాన పోరాడామన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో అధికార పార్టీ అయినా కాంగ్రెస్‌లోకి రావాలని ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ నాయకులు తహతాహలాడుతున్నారని వారిని దూరం పెట్టాలని కోరారు. మరిపెడ మండల కేంద్రానికి సంబంధించిన కీలక పదవులు దక్కించుకునే ఆలోచనలో పార్టీ ఫిరాయింపులకు పాల్పడతారన్నారు. కష్టపడి పనిచేసిన నాలాంటి వాళ్లకి గుర్తింపునివ్వాలని, నామినేటెడ్ పదవులు ఏదైనా సరే కష్టపడ్డ కార్యకర్తలకు నాయకులకు గుర్తించి మా కష్టానికి తగ్గట్టు ప్రతిఫలాన్ని చూపించాలన్నారు.

అయోధ్య రాముని అక్షింతలు గడపగడపకు పంపిణీ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని ఉప్పరపల్లి రామలింగేశ్వర దేవాలయంలో సోమవారం అయోధ్యలోని శ్రీరాముని అక్షింతలకు పూజలు నిర్వహించిన ఊరేగింపు చేశారు. భక్తులకు అక్షింతలను గ్రామంలోని ప్ర తి గడప గడపకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ ఎలబోయిన సారయ్య, మాజీ సర్పంచ్ శ్రీరామోజు మహేశ్వర చారి, భక్తులు అరిగే విజేందర్, బండారు వెంకన్న, మంచాల శంకర్, శాగంటి శ్రీనివాస్, యారా ముత్తయ్య, మంచాల యాకరాజ్యం, కొంచెం శ్రీనివాస్, ఎటురోజు రాజు కుమార్, ఎటురోజు బ్రహ్మచారి,తండా సంపత్, నూకల వెంకన్న, మంచాల కుమారస్వామి, పబ్బతి సారంగం, నారాయణమ్మ, ఉచ్చాల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం







- నిరుద్యోగుల కోసం గుర్తురులో స్కిల్ డెవలప్మెంట్ ఏర్పాటు
- పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు యువత మహిళలకు ఉపాధి ఉద్యోగ కల్పన లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తామని దాని కోసం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేసి తీరుతుందని, తొర్రూర్ మండలంలోని గుర్తురు గ్రామంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌కు భూమి పూజ చేసినట్లు పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని గుర్తురు గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతుల కృషితో వారి తల్లిదండ్రులు అనుమాండ్ల లక్ష్మమ్మ పాపిరెడ్డి జ్ఞాపకార్థం 70 ఎకరాల్లో స్కిల్ డెవలప్మెంట్ ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పిస్తామని దానికోసం ఈరోజు భూమి పూజ చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్, ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే జాటూత్ రామచంద్రు నాయక్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొని మాట్లాడారు. పాలకుర్తి నియోజకవర్గం కాకుండా రాష్ట్ర మొత్తం స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమానికి శ్రీకారంచుట్టి అన్ని నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని వారు కోరారు. అలాగే నియోజకవర్గంలోని యువత, మహిళలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల కోరిక మేరకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమానికి ఎంత ఖర్చైనా వెనకాడకుండా సంవత్సరంలో యువతకు ఉపాధి కల్పించే ఏర్పాట్లు చేస్తామన్నారు. మొదటి విడత కాకుండా రెండు మూడు దశల్లో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి తెలిపారు.

ఈ పూజా కార్యక్రమాల్లో హనుమాన్ల రాజేందర్ రెడ్డి ఝాన్సీ రెడ్డి, రాజా రామ్మోహన్‌రెడ్డి, యశస్విని రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాదరావు, మొగుల అశోక్ గౌడ్, నాయకులు హనుమాన్ల తిరుపతిరెడ్డి, నరేందర్ రెడ్డి, సుంచు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

గీతా పారిశ్రామికాభివృద్ధి సంస్థ ఏర్పాటు చేయాలి

- సంఘం అధ్యక్షులు ధీకొండ శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



రాష్ట్రంలోనే గౌడ కులస్తులకు గీతా పారిశ్రామిక అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసి, వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని గౌడ సహకార పరపతి సంఘం నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ధీకొండ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలో గౌడ సహకార పరపతి సంఘం 19వ వార్షిక సమావేశం తాళ్ళపెల్లి హేమాద్రిగౌడ్ అధ్యక్షతన నిర్వహించి నూతన కమిటీని ప్రకటించారు.సంఘ ప్రధాన కార్యదర్శిగా జలగం శ్రీనివాస్ గౌడ్, కోశాధికారిగా బాలగాని నరసయ్య గౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం నూతన అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులకు బీసీ రుణాల్లో ప్రాధాన్యత కల్పించాలని, గౌడ కులస్తులకు ప్రత్యేక పథకాలు ప్రకటించాలన్నారు. వృద్ధులైన గీత కార్మికులకు ఐదు వేలు పెన్షన్ ఇవ్వాలని, ఈత, తాటి చెట్లు ఎక్కేందుకు ఉపయోగపడే యంత్ర పరికరాలను రాయితీపై గీత కార్మికులకు అందించాలని కోరారు. అనుబంధ పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని, బార్, వైన్స్ లైసెన్సుల్లో గీత కార్మికులకు 25 శాతం కేటాయించాలని కోరారు. రాబోయే రెండు సంవత్సరాలలో అందరి సహకారంతో సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మెడిసిన్ విద్యార్థినికి సన్మానం

గౌడ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో మెడిసిన్‌లో సీటు పొంది ప్రస్తుతం జగిత్యాల మెడికల్ కళాశాలలో మెడిసిన్ చదువుతున్న సంఘ సభ్యులు గునిగంటి శ్రీనివాస్ చిన్న కూతురు సాయి శివానిని శాలువా మెమెంటోతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సాయి శివాని మాట్లాడుతూ ఇంతమందితో సన్మానం అందుకోవడం చాలా ఆనందంగా ఉందనిరాబోయే కాలంలో బాగా చదువుకొని ప్రజలకు సేవ చేస్తానన్నారు. నూతన కమిటీ నియామకానికి సహకరించిన పరపతి సంఘం ప్రతినిధులకు శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపా జిల్లా ఉపాధ్యక్షుడు పెరుమాళ్ళ రమేష్ గౌడ్, మండల గోపా అధ్యక్షులు రాయపల్లి యాకయ్య గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి కొయ్యడ కుమారస్వామి, గౌడ నాయకులు రమేష్ గౌడ్, దేశ గాని కుమార్ గౌడ్, కొండం జనార్ధన్ గౌడ్, నానం రత్నశేఖర్ గౌడ్, పులి ముత్తిలింగం గౌడ్, బండారి ఎల్లా గౌడ్, మోడం వెంకన్న గౌడ్, సోమ నరసయ్య గౌడ్, నగేష్ గౌడ్, నిమ్మల శేఖర్ గౌడ్, కుంభం మహేష్ గౌడ్, చీకటి రమేష్ గౌడ్, కోటగిరి కుమార్ గౌడ్, చీకటి వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడలు ఐక్యమత్యానికి దోహదపడతాయి

- సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు నాయక్

నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులకు క్రీడలు ఐక్యమత్యానికి దోహదపడతాయని సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్ అన్నారు. మండలంలోని నారబోయిన గూడెం నలిగాని తండాలో ఈనెల 6న పాలకుర్తి నియోజకవర్గ స్థాయి కబడ్డీ క్రీడా పోటీలు ప్రారంభం కావడంతో సోమవారం జరిగిన ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. నియోజకవర్గ స్థాయి క్రీడల్లో మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన క్రీడాకారులు విజేతగా నిలిచారు. నారబోయినగూడెం నలిగాని తండలో సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు కునుసోత్ ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో క్రీడ పోటీలను నిర్వహించామని నిర్వాహకుడు ప్రవీణ్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా రాంబాబు నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సేవాలాల్ సేన కృషి చేస్తుందని తెలిపారు. విజేతలకు నగదు ప్రోత్సాహకాలతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్.వెంకట్ రెడ్డి, మూడవత్ సోమేష్, మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ మూడవత్ ఉపేందర్ నాయక్, మూడవత్ యాకన్న నాయక్ బానోత్ శ్యామ్ నాయక్, బానోత్ మంగ్య నాయక్, గుగులోతు సుక్య, పొడిశెట్టి అంజయ్య గుగులోతు యాకన్న నాయక్, పోటిశెట్టి వెంకన్న, సేవాలాల్ సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎస్పీ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షు లు దేపావత్ పరశురాం నాయక్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆంగోతు సికిందర్ నాయక్, సిపాయి నాయక్ ,గ్రేటర్ హైదరాబాద్ కార్యనిర్వహణ అధ్యక్షులు ఇస్లావత్ శివ నాయక్, జనగామ అధ్యక్షులు శంకర్‌నాయక్, ఉపాధక్షులు రాజు నాయక్, సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు అనిల్ నాయక్‌తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రజాధారణ పొందిన పత్రిక 'నవతెలంగాణ'

- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి
- ప్రభుత్వ చీఫ్ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య
- కాంగ్రెస్ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు



సబ్బండ వర్గాల ప్రజల సమస్యలను వెలికితీస్తూ, ప్రతిపక్షాలకు వారి బాధ్యతలను గుర్తు చేస్తూ, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ రెండు తెలుగు రాష్ట్రాల్లో 'నవతెలంగాణ' పత్రిక ప్రజల మన్ననలను పొందుతుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు.సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ చీఫ్ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిలతో కలిసి కలిసి నవతెలంగాణ-2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను వెలికితీస్తూ, రాబోయే రోజుల్లో 'నవతెలంగాణ' మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్ ఐలయ్య మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్యన వారధిగా 'నవతెలంగాణ' కృషి అభినందనీయమన్నారు. పాలకుర్తి నియోజక వర్గం కాంగ్రెస్ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ 'నవతెలంగాణ' బడుగు, బలహీన వర్గాల ప్రజల గొంతుక అని, వారి పక్షాన సమస్యలు వెలికితీస్తూ పరిష్కారం దిశగా కృషి చేస్తుందన్నారు. సమాజంలో పత్రికలు మార్గదర్శకంగా ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో నవతెలంగాణ సీనియర్ జర్నలిస్టు తాటికొండ సదాశి వరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుమాండ్ల తిరుపతి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చిత్తలూరి శ్రీనివాస్, మాజీ ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్ రెడ్డి, చాపల బాబు రెడ్డి, కుందూరు గోపాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోమా రాజశేఖర్, మెరుగు మల్లేశం గౌడ్, అశోక్ రెడ్డి, గంజి విజయపాల్, గంజి ప్రసాద్ రెడ్డి, గంజి దేవేందర్ రెడ్డి, జర్నలిస్టులు పస్తం సైదులు, అంకం సురేష్, బందు శ్రీధర్, పంతం సురేందర్, రాజు, కిరణ్, కృష్ణ, శ్రీకాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాల అధ్వర్యంలో అడ్మిషన్ల స్పెషల్ డ్రైవ్

నవతెలంగాణ-గార్ల



2024-25 అడ్మిషన్ డ్రైవ్‌లో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం కళాశాల అధ్యాపక బృందం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆర్.గోవిందరావు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులచే నాణ్యమైన విద్య లభిస్తుందని, రూపాయి ఫీజు లేకుండా ఉచిత అడ్మిషన్‌లు పొందవచ్చని ఈ అవకాశాన్ని మండలంలో ఎస్ఎస్‌సి చదువుతున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ కళాశాలలో చదివి విద్యార్థులకు విశాలమైన తరగతి గదులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, సైన్స్ ప్రయోగశాలలు, లైబ్రరీ, అర్హులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్ సదుపాయంతో పాటు, సేవా భావన్ని పెంపొందించేందుకు ఎన్ఎస్ఎస్ తదితరులు సౌకర్యాలు ఉన్నాయని ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకునేందుకు ప్రభుత్వ కళాశాలలో చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం సభ్యులు వేముల రవీందర్, తోట నాగేశ్వరరావు, యూ.శ్రీనివాస్ పాల్గొన్నారు.

మేనిఫెస్టో అమలులో ప్రభుత్వం మందంజ

- మాజీ టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కిషన్ నాయక్

నవతెలంగాణ-బయ్యారం

కాంగ్రెస్ ఎన్నికల ముందు ప్రకటించిన మేనిఫెస్టో అమలులో ముందంజలో ఉందని కాంగ్రెస్ మాజీ టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, మాజీ ఎంపీపీ గుగులోత్ కిషన్ నాయక్ అన్నారు. సోమవారం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో మండలాధ్యక్షులు కంబాల ముసలయ్య, పట్టణాధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో 6 గ్యారంటీలని ప్రకటించడం జరిగిందని, కాంగ్రెస్ ముఖ్య మంత్రిగా పదవి ప్రమాణం చేసిన 48 గంటలలో రెండు గ్యారంటీలు అమలు చేసిందని, మిగిలిన 5 గ్యారంటీలను 100 రోజులలో అమలు చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, మండలంలో 15776 లబ్ధిదారుల నుండి దరఖాస్తులు రావడం జరిగిందని, ఈ నెల 17 వరకు ఆన్లైన్ చేయడం జరుగుతుందని, మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని ఎవరికి ముడుపులు ఇవ్వకూడదని ఎవరైనా అలాంటి వాళ్ళు వున్నారని తెలిస్తే వెంటనే మండల కాంగ్రెస్ పార్టీ దృష్టికి తీసుకుపోవాలని సూచించారు. ఈ సమావేశంలో సర్పంచులు ధనసరి కోటమ్మ, బోడ రమేష్, ఎంపీటీసీలు తమ్మిశెట్టి కుమారి, భూక్యా లక్ష్మి (గణేష్), సర్పంచులు పోలేబోయిన వెంకటేశ్వర్లు, సర్పంచ్ వట్టం స్వరూప, కారం బాస్కర్, చింత సుబద్రా, మండల మహిళాధ్యక్షురాలు తగిరి నిర్మలా రెడ్డి, బత్తిని రామ్మూర్తి గౌడ్, రాసమళ్ల నాగేశ్వరరావు, వెంకటపతి, పగడాల శ్రీనివాస్, నాయకులు గౌరీశెట్టి వెంకన్న, భూక్యా రవి నాయక్, మధుకర్ రాజు, పెద్దిని వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్ పోతుగంటి సుమన్, నాగరాజు, నద్దునూరి లింగయ్య, ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు దాసరి శ్రీధర్, అలాగ్జాండర్, తొట్టి అశోక్ పాల్గొన్నారు.



సావిత్రి బాయి పూలే స్ఫూర్తితో ముందుకు సాగాలి

- నోడల్ అధికారి నర్సయ్య

నవతెలంగాణ-పాలకుర్తి



చదువుల తల్లి సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో ఉపాధ్యాయులు ముందుకు సాగాలని విద్యాశాఖ నోడల్ అధికారి పోతుగంటి నరసయ్య అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలో గల విద్యా వనరుల శాఖలో టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను జిల్లా ఉపాధ్యక్షురాలు హేమలత, జిల్లా కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్, మండలాధ్యక్షుడు వీరమల్ల బాబయ్యతో కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘసంస్కర్త, ఉపాధ్యాయురాలు, రచయిత అయినటువంటి పూలేను ఆదర్శంగా తీసుకొని బహుముఖంగా తమ సేవలను విద్యారంగానికి వినియోగిస్తున్న మహిళ ఉపాధ్యాయురాళ్లను గౌరవించడం హర్షించదగ్గ విషయమని, సావిత్రిబాయి పూలే జీవితం సమాజంలోని అన్ని వర్గాల మహిళలకు ఆదర్శనీయమని పేర్కొన్నారు. పూలే జయంతి ఉత్సవాల సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను గౌరవించేందుకు టీఎస్ యుటిఎఫ్ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చిదురాల రమేష్, జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ తోట వెంకట్, మహిళా సభ్యులు విజయ రాణి, సునీత, తమ్మి మధు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో రక్తహీన పరీక్షలు

నవతెలంగాణ-బయ్యారం



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తహీనత(ఎనీమియా) పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కోటేష్, గవర్నమెంట్ హాస్పిటల్ స్టాఫ్ నర్స్ సులోచన, భాగ్య విద్యార్థినీ, విద్యార్థుల రక్త పరీక్షల నమూనాలు సేకరించి వాటిని పరీక్షించి రక్తహీనత గురించి విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీ.ఓ సంతోష్, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టాన్ని ఆయుధంగా వాడుకోవాలి

- కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి



నవతెలంగాణ-మల్హర్‌రావు/మహాదేవపూర్

సమాచార హక్కు చట్టాన్ని ఆయుధంగా వాడుకుంటూ, అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం కాటారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక-2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ అవినీతి నిర్మూలనకు నడుం బిగించాలన్నారు.అవినీతి అక్రమాలను ఎదుర్కొనేందుకు యువత, రైతులు, ప్రజలు సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకొని పేద ప్రజలకు న్యాయం చేసేవిధంగా ముందుకు నడవాలని అన్నారు. ఈ చట్టాన్ని దుర్వినియోగం కాకుండా చూడవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పాలనలో పారదర్శకత, అధికారులు జవాబుదారితనం ఉండాలని సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక మల్హర్ మండల అధ్యక్షుడు చింతల కుమార్‌యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ మండల ఉపాధ్యక్షుడు చొప్పరి రాజయ్య, ప్రధాన కార్యదర్శి శేనిగల లక్ష్మన్,కార్యదర్శి బండి సుధాకర్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి నూతన కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 32 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.

బాధితులు సమస్యలను నిర్భయంగా తెలపాలి

- జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



నవతెలంగాణ-భూపాలపల్లి

శాంతి భద్రతలకు సంబంధించి బాధితులు నిర్భయంగా తమ సమస్యలను పోలీసులకు పిర్యాదు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే సూచించారు. సోమవారం జిల్లా పోలిస్ కార్యాలయంలో ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా వివిధ మండలాల నుంచి వచ్చిన 11 మంది బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను ఓపిగ్గా విన్నారు. బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై ఆయా సంబంధిత పోలిస్‌స్టేషన్ల అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారానికి పోలిస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. పోలీసుశాఖ పరిధి ప్రతి అంశాన్ని పరిష్కరించడం, బాధితులకు న్యాయం చేయడంలో సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని పోలిస్ అధికారులను ఆదేశించారు.

ప్రజాపాలన దరఖాస్తుల ఆన్లైన్ వేగవంతం చేయాలి

- మండల స్పెషల్ అధికారి, ఎంపీడీఓ



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని 15 గ్రామాల నుంచి వచ్చిన 9,107 దరఖాస్తులను ఆన్లైన్ నమోదు కార్యక్రమాన్ని ఆపరేటర్లు వేగవంతం చేయాలని మండల స్పెషల్ అధికారి స్పెషల్ అధికారి అవినాష్, ఎంపీడీఓ నరసింహమూర్తి ఆదేశించారు. సోమవారం మండలంలోని మల్లారం, తాడిచెర్లలోని మిసేవా కేంద్రాల్లో ఆన్లైన్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. నమోదు కార్యక్రమాల్లో తప్పిదాలు ఉండకుండా చూడాలన్నారు.ఈ నెల 16 వరకు వందశాతం పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- ఎస్సై మచ్చ సాంబమూర్తి



నవతెలంగాణ-గణపురం

విద్యార్థిని విద్యార్థులు మొత్తం పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై మచ్చ సాంబమూర్తి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ నారాయణ హైస్కూల్‌లో పాఠశాల కరస్పాండెంట్ భానుచందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యాంటీ డ్రగ్స్, సైబర్ నేరాలు, విద్యా నైపుణ్యాలు, కెరీర్ ప్లాన్ మంచి ప్రవర్తన గురించి ప్రేరణ స్ఫూర్తి కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని, ఎలాంటి నేరాలకు పాల్పడకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్రవంతి, డైరెక్టర్ రవి పాల్గొన్నారు.

అంబట్‌పల్లి గ్రామంలో ఇంటింటి సర్వే...



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవ్‌పూర్ మండలం అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని హెల్త్ వెల్నెస్ సెంటర్ అంబట్‌పల్లి గ్రామంలో సోమవారం ఇంటింటి దీర్ఘకాలిక వ్యాధి గ్రస్థుల సర్వే చేపట్టారు. క్షయ, డయాబెటిస్, బీపీ, క్యాన్సర్, తదితర వ్యాధిగ్రస్తుల వివరాలు సేకరించి పరీక్షలు చేసి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ మసుక్ అలీ, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.




చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గణపురం

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జనవిజ్ఞాన వేదిక నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్‌ను సోమవారం ఎస్సై సాంబమూర్తి ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో చెకుముకి మండల కన్వీనర్ ఉపాధ్యాయులు చెలుమల శివ శంకర్, జెవివి మండల కన్వీనర్ నర్సింగ్, నితీష్, విద్యార్థి సంజయ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ కథనానికి స్పందన

వాటర్ ట్యాంక్ శుభ్రం చేయించిన అధికారులు



నవతెలంగాణ-మల్హర్‌రావు

',మిషన్ భగీరథ నీటిలో జలగ' అనే కథనం ఈనెల 6న నవ తెలంగాణ దినపత్రికలో ప్రచురించిన విషయం తెలిసిందే. ఈ కథనానికి రుద్రారం గ్రామపంచాయతీ అధికారులు, మిషన్ భగీరత అధికారులు, సిబ్బంది ఎట్టకేలకు స్పందించారు. గ్రామానికి సరఫరా అవుతున్న వాటర్ ట్యాంక్‌ను బ్లీచింగ్ పౌడర్ తో పరిశుభ్రం చేశారు. ఇందుకు గ్రామస్తులు నవ తెలంగాణ దినపత్రికకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పెండింగ్ కస్టం మిల్లింగ్ రైస్ సరఫరా పూర్తి చేయాలి

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి

జనవరి 31 వరకు రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 2022-23 వానాకాలం, యాసంగి సీ.ఎం.ఆర్. రైస్ డెలివరీ పూర్తి చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి 2022-23 వానాకాలం, యాసంగి సీఎంఆర్ రైస్ డెలివరీ, ప్రజాపాలన దరఖాస్తుల ఆన్ లైన్ నమోదు వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... ఇటీవల నిర్వహించిన ఢిల్లీ పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన బియ్యం భారత ఆహార సంస్థకు సరఫరా చేయాల్సి ఉందని, జనవరి 31 వరకు మరో గడువు ఇచ్చామని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు.2022-23కు సంబంధించి వానాకాలం పంట మరో 7 లక్షల83వేల504 మెట్రిక్ టన్నుల బియ్యం, యాసంగి పంటకు సంబంధించి 35 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం జనవరి 31 లోపు సరఫరా చేయాల్సి ఉందని అన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టిసారించి కస్టం మిల్లింగ్ రైస్ సరఫరా పూర్తయ్యేలా చూడాలని అన్నారు. రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ రుణాలపై రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేసి మిల్లర్లకు సరఫరా చేసిందని, త్వరితగతిన కస్టం మిల్లింగ్ ప్రక్రియ పూర్తి చేసి భారత ఆహార సంస్థకు రైస్ డెలివరీ చేయాలని అన్నారు. ప్రతి కిలో రేషన్ బియ్యంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రూ.39 సబ్సిడీ భరించి ప్రతి మనిషికి ఆరు కిలోల బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. రేషన్ బియ్యం రీసైక్లింగ్ పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైతే కేసులు నమోదు చేయాలని అన్నారు. ప్రస్తుత వానాకాలం పెండింగ్ ఉన్న పంట కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఇప్పటివరకు 44 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని రైతుల వద్ద మిగిలి ఉన్న ధాన్యాన్ని సైతం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని అన్నారు. రైతులకు ఎలాంటి తరుగు లేకుండా ట్రక్ షీట్లు అందించాలని కొనుగోలు చేసిన ధాన్యానికి సకాలంలో చెల్లింపులు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ.. ప్రజాపాలన దరఖాస్తులను ఆన్ లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. మండలాల వారీగా ఆన్ లైన్‌లో నమోదు చేసిన ప్రజాపాలన దరఖాస్తు వివరాలను, ప్రజాపాలన దరఖాస్తులలో రేషన్ కార్డులు లేని దరఖాస్తుల వివరాలను ప్రత్యేకంగా అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఆదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సరఫరాల అధికారి, పౌర సరఫరాల సంస్థ మేనేజర్, తదితరులు పాల్గొన్నారు.

కమలాపురం పేపర్ ఫ్యాక్టరీపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష



నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా మంగపేట మండలం కమలా పురం పేపర్ ఫ్యాక్టరీ 2014లో కొన్ని కారణాలవల్ల మూతపడింది. దానిని పునరుద్ధరణ చేయడానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో ఉన్నత అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ఆర్థిక కార్యకలాపాలను పెంచడానికి, ఉపాధి కల్పించడానికి ములుగు జిల్లాలో బిల్ట్ ఫ్యాక్టరీ పారిశ్రామిక యూనిట్ల పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇస్తుంది. కమలాపురంలోని బిల్ట్ ఫ్యాక్టరి పునరుద్ధరణకు ఐటిసికి అన్ని విధాలా సహాయ సహకారాలు అంది స్తామని సిఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మంత్రులు దనసరి అనసూయ సీతక్క, కొండా సురేఖ, పీఆర్ఎల్‌సీ పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి, పరిశ్రమల శాఖ కార్యదర్శి, సీఎంఓ అధికారులు, ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు.

నిజాన్ని నిర్భయంగా రాసే పత్రిక 'నవతెలంగాణ'

- జెడ్పీటీసీ గండ్ర పద్మ సత్యనారాయణరావు



నవతెలంగాణ-గణపురం

నిజాన్ని నిర్భయంగా రాసే పత్రిక 'నవతెలంగాణ' అని జెడ్పీటీసీ గండ్ర పద్మ సత్యనారాయణరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నవ తెలంగాణ క్యాలెండర్-2024 ఆవిష్కరించారు. తహసీల్దార్ మురళీధర్ రావు. ఎంపీడీవో అరుంధతి, ఎస్సై మచ్చ సాంబమూర్తి, వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, ఎంపీటీసీ శివశంకర్‌గౌడ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పొట్ల నగేష్, కో ఆప్షన్ సభ్యుడు ఎండి చోటే మియా, సొసైటీ వైస్ చైర్మన్ సిరిగినేని బాపూరావు, డైరెక్టర్ కన్నెబోయిన కుమార్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్, గ్రామ కమిటీ అధ్యక్షులు కృష్ణ, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మామిళ్ళ మల్లికార్జున్‌గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఆరుమూల ఎల్లస్వామి, దుర్గయ్య, కాల్వ రామ్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ముత్యాల రాజయ్య, మాజీ సర్పంచ్ కొత్తపద్మా వెంకన్న, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుల సుభాష్, నాయకులు నాగేశ్వరరావు, ఆర్ఎంపీ,పీఎంపీ మండల అధ్యక్షుడు నడిగోట్టి రాములు, మార్వాడి గణేష్, రాజపురోహిత్, శంకరమూర్తి, పొట్ల కిష్టయ్య హాజరై క్యాలెండర్ ఆవిష్కరించారు.

పనులు సకాలంలో పూర్తి చేయాలి : ఐటీడీఏ పీఓ అంకిత్



నవతెలంగాణ-తాడ్వాయి

వచ్చే నెల ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు నిర్వహించే మేడారం మహా జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం చేపట్టే అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. సోమవారం సమ్మక్క సారలమ్మ తాడ్వాయి మండలంలోని మేడారం, రెడ్డిగూడెం గ్రామాల్లో సాగునీటి, గ్రామీణ నీటి సరఫరా (మిషన్ భగీరథ) పనులను సంబంధిత ఇంజనీర్లు, ఐటీడీఏ అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. జంపన్న వాగుపై ఇసుక రీ హ్యాండ్లింగ్, లెవలింగ్, ఇంఫిల్ట్రేషన్ బావుల డీసిల్టింగ్‌ను పరిశీలించారు. ఏటూరునాగారం గోదాం నుంచి మేడారం వరకు బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ మెటీరియల్ డంపింగ్‌ను పరిశీలించి రేపటి నుంచి బ్యాటరీ ఆఫ్ ట్యాప్‌ల ఏర్పాటును ప్రారంభించాలని ఇరిగేషన్ ఇంజినీర్లను ఆదేశించారు. రెడ్డిగూడెం గ్రామంలో ప్రైవేట్ షెడ్‌లో గ్రామీణ నీటి సరఫరా (మిషన్ భగీరథ) మెటీరియల్, జిఐ షీట్లు, టాయిలెట్ మెటీరియల్, డోర్ ఫ్రేమ్‌లు, కుళాయిల బ్యాటరీ తదితర డంపింగ్‌ను పరిశీలించారు. రేపటిలోగా మెటీరియల్ డంపింగ్ పూర్తి చేయాలని, మరుసటి రోజు పనులు ప్రారంభించాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీర్లను ఆదేశించారు. మ్యూజియం ప్రాంతంలోని బోర్ వెల్స్ ఫ్లషింగ్, పొదలు క్లియరెన్స్ పనులను పరిశీలించి ఆవరణను పరిశుభ్రంగా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్(జి) జె వసంతరావు, స్టాటిస్టికల్ ఆఫీసర్ ఎం రాజ్‌కుమార్, సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆర్‌డబ్ల్యుఎస్ (ఎంబి) కె శంకర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సుభాష్, నారాయణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సతీష్, సదయ్య అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

తాత్కాలిక వంతెనను బలిష్టంగా చేపట్టాలి

- ఐటీడీఏ పీఓ అంకిత్



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

వచ్చే నెల ఫిబ్రవరిలో జరిగే మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు ప్రయివేటు వాహనాల్లో వచ్చే భక్తుల సౌకర్యం కోసం దొడ్ల వద్ద చేపట్టిన తాత్కాలిక డైవర్షన్ రోడ్డునవంతెన నిర్మాణం బలిష్టంగా ఉండాలని ఐటీడీఏ పీఓ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం మండలంలోని దొడ్ల, కొండాయి, ఊరట్టం వెళ్లే రోడ్లను ఐటీడీఏ అధికారులతో కలిసి సందర్శించారు. దొడ్ల నుంచి కొండాయి, మల్యాల గ్రామాల మీదుగా వెళ్లే దారిలో ఉన్న కొండాయి జంపన్నవాగు తాత్కాలిక కాజ్‌వే, కొండాయి నుంచి ఊరట్టం వెళ్లే దారిలోని కొండ్రేడు కాజ్‌వేను తనిఖీ చేశారు. రోడ్లు , భవనాల శాఖకు సంబంధించిన జంపన్నవాగుపై పూర్తయిన డైవర్షన్ రోడ్డును పరిశీలించారు. రాష్ట్రంలోని ములుగు వైపు నుంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం వైపు నుంచి పెద్ద సంఖ్యలో ప్రయివేటు వాహనాలకు ఈ రోడ్డు ఉపయోగపడనుంది. ఇందు కోసం దొడ్ల, కొండాయి వంతెన వద్ద రోడ్డును మరింత పటిష్ట పర్చాలని పీఓ అన్నారు. ఇప్పుడు ఉన్న ఇసుక బస్తాలు కాకుండా అదనంగా ఇసుక బస్తాలను వేసి రోడ్డు కోతకు గురికాకుండా చూడాలన్నారు. జాతర సమయంలో నీరు మరింత వచ్చే అవకాశం ఉందని, దానికి అనుగుణంగా కొండ్రేడు, కొండాయి కాజ్‌వేలు సిద్ధం చేయాలని డీఈఈ రఘువీర్‌ను ఫోన్‌లో ఆదేశించారు. కొండాయి నుంచి ఊరట్టం వరకు అర్అండ్‌బిఎ శాఖ ద్వారా మట్టి పనులు పిచ్చిమొక్కలతొలగింపు, గ్యాప్‌లో గ్రావెల్ పూడ్చివేత, లెవలింగ్ పనులు చేపట్టి రోడ్డును పటిష్టం చేయాలన్నారు. డోజర్లతో రోడ్డును చదును చేసి వాహనాలు సజావుగా వెళ్లేలా చూడాలని ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు, ఎస్ఓ రాజ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలను ఐటీడీఏ ప్యానల్ టీమ్ సందర్శన



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని కర్లపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను సోమవారం ఐటీడీఏ ప్యానల్ టీమ్ సావిత్రి బృందం సందర్శించి పరిశీలించారు. ఉపాధ్యాయుల, ప్రదానోపాధ్యాయులు, ఏఎన్ఎం, కంప్యూటర్, 4వ తరగతి ఉద్యోగుల పనితీరు, మెనుప్రకారం భోజనం, పరిసరాల పరిశుభ్రత తదితర వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఉపాధ్యాయుల డైరీ, మార్క్స్ నోట్స్, లేసన్ ప్లాన్, ఇయర్ ప్లాన్,పీరియడ్ ప్లాన్ పరీక్ష నోటు బుక్స్, ల్యాబ్ నోట్స్, లైబ్రరీ నోట్స్, బుక్స్‌తోపాటు విద్యార్థుల నైపుణ్యంను పరిశీలించారు. కాగా ప్రదానోపాధ్యాయులు కల్తీ శ్రీనివాస్ పాఠశాల రికార్డులను ప్యానెల్ హెడ్ కు చూపించారు. పాఠశాలలోని అన్ని గదులతోపాటు మినరల్ వాటర్ ప్లాంట్,ఆట స్థలాలను పరిశీలించారు. అనంతరం పాఠశాల పనితీరు బోధించిన విష యాలపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి చర్చించారు. ఈకార్యక్రమంలో ప్యానెల్ టీమ్ ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు, 4వ,తరగతి ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి శ్రీజ



నవతెలంగాణ - ములుగు

ప్రజావాణి లో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కారం చూపాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి వేణుగోపాల్ తో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 23 దరఖాస్తులు వచ్చాయి. అందులో 10 రెవెన్యూ, 04 ఉద్యోగాలు, 09 ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేసి అదనపు కలెక్టర్ మాట్లాడారు. ఇంటర్మీడియట్ చదువుకునే విద్యార్థులకు ఎంసెట్ పరీక్ష కోసం శిక్షణ తరగతుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కన్నాయిగూడెం, వెంకటాపురం మండలాలలో జూనియర్ కళాశాల కోసం తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ములుగు జిల్లాలో నిరుద్యోగ యువత కోసం వివిధ ప్రముఖ కంపెనీలతో సంప్రదించి మెగా జాబ్ మేళాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థులు మెరుగైన ర్యాంకులు సాధించే విధంగా ప్రత్యేక తరగుతులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ డీఈ నాగేశ్వరరావు, సీపీఓ ప్రకాష్, పశు వైద్య అధికారి విజయభాస్కర్, బీసీ సంక్షేమ అధికారి లక్ష్మన్, ఇంటర్మీడియట్ విద్య అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మేడారంలో వీల్ చైర్ వితరణ



నవతెలంగాణ- తాడ్వాయి

మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల ఆల యంలో అనారోగ్యాలు, గాయాలు, వైకల్యాలు, వయసు సంబంధిత ఆరోగ్య పరిస్థితిల కారణంగా నడవలేక, కష్టంగా అసాధ్యంగా ఉన్న వికలాంగ బాధితుల కోసం మేడారం ఎండోమెంట్ జూనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ బంధువులు వీల్ చైర్‌ను సోమవారం బహుకరించారు. గద్దెల వరకు భక్తులను వీల్ చైర్ ద్వారా తీసుకొచ్చి ప్రత్యేక దర్శనం చేయిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వర్, రఘువీర్, బాలకృష్ణ, బంగారి ధనుంజయ, ఎండోమెంట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పూర్తి స్థాయిలో జాగ్రత్తలు తీసుకోవాలి : మంత్రి దామోదర



నవతెలంగాణ - ములుగు

మేడారం జాతరలో వైద్య ఆరోగ్య పరంగా పూర్తి స్థాయిలో జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య ఆయుష్, ఫుడ్ సేఫ్టీ శాఖ ఉన్నతాధి కారులతో మేడారం జాతర ఏర్పాట్లపై ఆరోగ్య పరిరక్షణ పై హైదరాబాద్ లోని అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచి వాలయం లోని తన కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల నుండే వివిధ వారాలలో యాత్రికులు లక్షలాది గా వస్తున్న నేపథ్యంలో ఇప్పటినుండే ప్రధాన ప్రాంతాలలో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మందులు, పరీక్ష పరికరాలు, నోటీసు బోర్డులు తదితర ఏర్పాట్లను చేయాలని అధికారులకు సూచించారు. వచ్చేనెల 15వ తేదీ నుండి ప్రధాన జాతర తేదీలైన ఫిబ్రవరి 21 నుండి 24 వరకు పూర్తిస్థాయిలో 3 షిఫ్ట్ లలో మెడికల్ క్యాంపులను, సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు పలు టీములుగా పనిచేస్తూ చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తు మాట్లాడుతూ.. పలు ప్రాంతాలలో 90 వరకు వివిధ రకాల మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రధాన జాతర సందర్భాలలో 3 షిఫ్టులుగా నిర్వహిస్తు న్నామన్నారు. మాస్కులను అందించేందుకు చర్యలు తీసు కుంటున్నామన్నారు. వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ ఆర్ వి కర్ణన్, ఆయుష్ డైరెక్టర్ శ్రీమతి ప్రశాంతి, ఫుడ్ సేఫ్టీ డైరెక్టర్ శ్రీమతి శివలీల, గిరిజన సంక్షేమశాఖ అదనపు సంచాలకులు సర్వేశ్వర్ రెడ్డి, డీఎంఈ డాక్టర్ త్రివేణి, డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ రవీంద్ర నాయక్, టీవీవీపీ కమిషనర్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్సైగా శ్రీకాంత్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ- తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి పోలిస్ స్టేషన్ ఎస్సైగా ననిగంటి శ్రీకాంత్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. 2012 బ్యాచ్ కి చెందిన ఎస్సై శ్రీకాంత్ రెడ్డి రేగొండ పోలిస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తించారు. బాధ్యతలు స్వీకరణ అనంతరం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తామన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా నేరుగా పోలిస్ స్టేషన్‌లో సంప్రదించాలని తెలిపారు. మండలంలో శాంతి భద్రత పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు జూదం అక్రమ మద్యం వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. అనంతరం నూతన ఎస్సైకి పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

వనదేవతలను దర్శించుకున్న నూతన ఎస్సై



తాడ్వాయి నూతన ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక మొక్కలు చెల్లించారు. పూజార్లు ఎండోమెంట్ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలకు అధికారులు పూజారులు ఆయనను సన్మానించారు. పూజారులు రానా రమేష్, దోబే రమేష్ ఎండోమెంట్ సిబ్బంది మధు, జగదీశ్వర్, శ్యామ్ పూజారులు తదితరులు పాల్గొన్నారు.

18న ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు పర్యటన

నవతెలంగాణ-వెంకటాపురం

ఈ నెల 18 నుంచి 20 వరకు వాజేడు, వెంకటాపురం మండలాల్లో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు పర్యటించనున్నట్టు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంపా రాంబాబు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. వాజేడు, వెంకటాపురం ప్రజల సమస్యలు గుర్తించి అధికారుల దృష్టికి తీసుక వెళ్లనున్నారు. ఈ పర్యటనలో ప్రజా ప్రతినిధులు,ప్రజలు, పార్టీ నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

మొక్కులు చెల్లించుకున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మహాదేవపూర్



రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, గెలిచిన విషయం తెలిసిందే. కాగా సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి అంగోత్ సుగుణ మేడారంలో సమ్మక్క సారలమ్మకు, రామప్ప దేవాల యంలో మొక్కులు చెల్లించుకున్నారు. జెడ్పిటిసి గుడాల అరుణ, మహిళా అధ్యక్షురాలు సత్యమ్మ, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ పద్మ, ఐదు మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

రోడ్డు ప్రమాద బాధితుడికి జ్వాల యూత్ ఆర్థికసాయం

నవతెలంగాణ-మంగపేట



రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న తిమ్మంపేట గ్రామానికి చెందిన భూక్య పవన్‌కు సోమవారం జ్వాల యూత్ అధ్యక్షుడు కోడెల నరేష్ రూ.13000 ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ పేద కుటుంబానికి చెందిన పవన్ వైద్యం చేయించుకోవాడానికి ఇబ్బందులు పడుతుండడంతో జ్వాలా యూత్ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించి అందించినట్లు తెలిపాడు. ఆపన్నులకు సాయం అందించేందుకు పిలుపునిచ్చిన వెంటనే స్పందించి సహకరిస్తున్న దాతలకు నరేష్ కృతజ్ఞతలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో జ్వాలా యూత్ ట్రస్ట్ నాయకులు మునిగల రాకేష్, పుల్లంశెట్టి అజయ్, ముప్పారపు రాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి సూర్య ఆర్థికసాయం

నవతెలంగాణ-మంగపేట



అనారోగ్యం బారినపడి తీవ్ర ఇబ్బందులు పడుతున్న నిరు పేద కుటుంబానికి మంత్రి సీతక్క తనయుడు పదివేల రూపాయల ఆర్థికసాయం అందించి దాతత్వం చాటుకున్నాడు. మండలంలో నర్సింహాసాగర్ గ్రామానికి చెందిన గుండెబోయిన నాగేందర్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇబ్బందులు పడుతున్నాడు. ఈ విషయాన్ని అదే గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు ముకురాల నరేందర్ సూర్య దష్టికి తీసుకు వెళ్లగా వెంటనే స్పందించిన సూర్య తనవంతుగా పదివేల రూపాయల నగదును నాగేందర్ కుటుంబానికి ముకురాల నరేందర్ ద్వారా అందించాడు.

లబ్ధిదారునికి ఎల్వోసీ అందజేత

నవతెలంగాణ -మహాముత్తారం



మహాముత్తారం మండలం బోర్లగూడెం గ్రామానికి చెందిన బోయిని మల్లేష్ కి బ్రెయిన్‌కి సంబంధించి హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సహాయం కొరకు కుటుంబ సభ్యులు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు తెలుపగా వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వారికీ రూ. 2లక్షల50వేల ఎల్ఓసి మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు సోమవారం వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేశారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు కు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

ఎస్‌టియుటిఎస్ సంఘం క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-గోవిందరావుపేట



ఎస్‌టియుటిఎస్ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని సోమవారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి గొంది దివాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ దివాకర్ ఎస్టీయూ టీఎస్ సంఘ ఉపాధ్యాయులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సమస్యల పరిష్కారంలో ఎస్టీయూ టీఎస్ సంగం ముందుండి నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోవిందరావు పేట మండల అధ్యక్షుడు కందిక రాజు , ప్రధాన కార్యదర్శి జన్ను శంసన్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు సోలం క్రిష్ణయ్య మరియు ఉపాద్యాయులు, యస్ రమేష్, యం రేణుక , వై లక్ష్మీ, ఎం ఆర్ సి సిబ్బంది, బి విష్ణు,చందు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను సన్మానించిన ఐకేపీ సీసీలు

నవతెలంగాణ-గణపురం



మండల నూతన తహసీల్దార్ మురళీధర్‌రావు బాధ్యతలు చేపట్టారు. కాగా సోమవారం మురళీధర్‌రావును స్తానిక ఐకేపీ సీసీలు హిమాం, బాబా, శకుంతల తదితరులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

కోటగుళ్ళు గోశాల గోమాతలకు దానా బస్తాల వితరణ

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు గణపురం మండల కేంద్రానికి చెందిన శ్రీపతి మంజుల రాజు, ముప్పిడొజు శిరీష, శరత్ దంపతులు సోమవారం దానా బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. గోశాలకు దాన బస్తాలను అందజేసిన దంపతులకు కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపింది.

కోల జనార్ధన్ మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే సంతాపం

నవతెలంగాణ-గణపురం

ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు కోలా జనార్ధన్ పటేల్ మృతి పట్ల భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సోమవారం కోలా జనార్ధన్ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. వారి వెంట భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, సర్పంచ్ లు నారగాని దేవేందర్ గౌడ్, రామంచ భద్రయ్య, ఎంపీటీసీ లు మోటపోతుల శివశంకర్ గౌడ్, మంద అశోక్ రెడ్డి, మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి. సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, సీనియర్ నాయకులు ముక్కెర సాయిలు, చాంద్ పాషా,తంగళ్లపెల్లి వెంకన్న, మోటపోతుల చందర్,బోయిని సాంబయ్య,ఆవుల రవి, వావిలాల మొగిలి, ఈర్ల సారయ్య, పాశికంటి రామకష్ణ, మార్క కుమార్, మార్క మొగిలి,మద్దెల అశోక్, భీష్మచారి,బొబ్బల సాంబయ్య, సోషల్ మీడియా కన్వీనర్ హాఫీజ్ పాల్గొన్నారు.

కిటకిటలాడుతున్న గాజుల దుకాణాలు... !

నవతెలంగాణ-గోవిందరావుపేట



ఇద్దరు కొడుకులు ఉన్న తల్లి సంక్రాంతి లోగా ఒక కొడుకు ఉన్న తల్లికి గాజులు వేయించాలని, లేదంటే కీడు జరుగుతుందంటూ మండల వ్యాప్తంగా ముమ్మరంగా ప్రచారం సాగుతోంది. దీంతో కొద్దిరోజులుగా మండల వ్యాప్తంగా గాజుల దుకాణాలు మహిళలతో కిటకిటలాడుతున్నాయి. ఈ ప్రచారం ఎలా పుట్టింది అనేది ఎవరికి అర్థం కాని పరిస్థితి నెలకొంది. గాజుల దుకాణం వాళ్లే తమ గిరాకీ కొరకు పుట్టించారని కొందరు ప్రచారం చేస్తుండగా 50 రూపాయల గాజుల కోసం ఎందుకు ప్రచారం చేస్తారని మరికొందరు గుసగుసలా డుతుండడం గమనార్హం. అయితే గతంలో మాట్లాడుకొని వారు తగాదా పడిన బంధుమిత్రులు గాజుల కీడు పుణ్యమా అని కలిసిపోయి గాజులు వేయించుకోవడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది. ఒకరకంగా ఈ ప్రచారం సమాజానికి మేలే చేసిందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ఖర్చు బారెడు.. చెల్లించేది మూరెడు !

- పెరిగిన ధరలు, పెండింగ్ బిల్లులతో ఇక్కట్లు
- ఇదీ 'మధ్యాహ్న భోజనం' ఏజన్సీల దుస్థితి

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం ఏజన్సీ నిర్వాహకులు ఆర్థిక భారం ఎదుర్కొంటున్నారు. పెరిగిన ధరల వల్ల కూరగాయలు, నిత్యావసర సరుకులు కొనుగోలు చేయలేకపోతున్నారు. దీంతో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించలేకపోతున్నారు. మరోవైపు కొన్ని నెలలుగా బిల్లులు పెండింగ్ ఉండడంతో రోజువారీ భోజ నానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇందుకు జయ శంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలోని మధ్యాహ్న భోజనం ఏజెన్సీల నిర్వాహకులే నిదర్శనం.

ధరల భారం ఇలా... (రోజుకు ఒక్కో విద్యార్థిపై)

తరగతి	చెల్లిస్తుంది	అవుతున్న ఖర్చు	భారం
1-5	రూ.5.45	రూ.16.84	రూ.11.41
6-10	రూ.8.15	రూ.19.44	రూ.11.29
గుడ్లు(3)	రూ.15	రూ.21	రూ.6
పప్పులు,కూరగాయలు	రూ.40	రూ.150	రూ.110
మంచినూనె, చింతపండు	రూ.80	రూ.140	రూ.60
కారం	రూ.150	రూ.300	రూ.150

మండల వ్యాప్తంగా మొత్తం విద్యార్థులపై రోజు వారి భారం అదనంగా రూ.2580 పడుతోంది.

మల్హర్‌రావు మండల వ్యాప్తంగా 5 జిల్లా పరిషత్, 2 ప్రాథమికోన్నత, 27 ప్రాథమిక, ఒక కస్తూర్బా, ఒక మోడల్ స్కూల్ మొత్తం 37 పాఠశాలలు ఉన్నాయి. ఇందులో మొత్తం 1,853మంది విద్యార్థులు విద్యనభ్యసి స్తున్నారు. కాగా వీరికి ప్రతిరోజు మధ్యాహ్న భోజనం అందించాల్సి ఉంటుంది. పెరిగిన ధరలతో ఏజన్సీ నిర్వహకులు ఇబ్బందులకు గురవుతున్నారు. గత ప్రభుత్వం మధ్యాహ్న ఏజన్సీలు స్లాబ్ రేటు పెంచినా అమలులోకి రాలేదు. పెరిగిన ధరల ప్రకారం ఒక్కో విద్యార్థికి రూ.20 స్లాబ్ రేటు పెంచితే మంచి ఆహారం అందే అవకాశం ఉంది. శనివారం, గురువారం బిర్యానీ, కిచిడి అందించాల్సి ఉండగా ఒక్కో విద్యార్థిపై అదనంగా భారం పడడంతో కొన్ని పాఠశాలల్లో వడ్డించడం లేదు. దీనికి తోడుగా గత ఆరు నెలలుగా ఏజన్సీలకు రావాల్సిన దాదాపు మండల వ్యాప్తంగా రూ.5లక్షల బకాయిలు రావడం లేదని నిర్వాహకులు వాపోతున్నారు. కొన్ని పాఠశాలల్లో నామమాత్రంగా పప్పు,చారుతో భోజనం అందిస్తున్నారు. గుడ్లు కూడా సక్రమంగా అందించడం లేదు.ఇప్పటికైనా అధికారులు స్పందించి పెరిగిన ధరలకు అనుగుణంగా బిల్లులు చెల్లించాలని, పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

పెరిగిన ధరల ప్రకారం ఇవ్వాలి

ఇటీవల పెరిగిన ధరలు వల్ల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడం నిర్వాహకులకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రభుత్వమే పెరిగిన ధరలకు అనుగుణంగా బిల్లులు చెల్లించాలి.అలాగే పెండింగ్ లో ఉన్న బకాయిలు తక్షణమే చెల్లించాలి.

: అక్కల బాపు యాదవ్, యువైఏపిఐ రాష్ట్ర అధ్యక్షుడు





'చెల్పూర్ గ్రామంలో ఎస్బీఐ బ్యాంకు ఏర్పాటు చేయాలి'

నవతెలంగాణ-గణపురం


చెల్పూర్ గ్రామంలో ఎస్‌బిఐ బ్యాంకు ఏర్పాటు చేయాలని శ్రీ శ్రీనివాస వర్థక సంఘం అధ్యక్షుడు వీరవేని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం భూపాలపల్లి ఎస్బిఐ మేనేజర్‌కు వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. ప్రజలు వ్యాపార వాణిజ్య సంఘాలు చెల్పూర్‌లో ఎస్బిఐ బ్యాంకు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో చెల్పూర్ గ్రామంలో ఉన్న ఎస్బిఐ బ్యాంకును తిరిగి తమ గ్రామంలో ఏర్పాటు చేయాలని కోరారు. మేనేజర్ స్పందించి బ్యాంక్ ఏర్పాటుకు రీజనల్ మేనేజర్‌కి విన్నవిస్తామని తమ వంతు సహకారం అందిస్తామని చెప్పినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ముల్కనూరి కరుణా సాగర్, తదితరులు పాల్గొన్నారు



దళితబంధుకు నిధులు మంజూరు చేయాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన దళితబంధు పథకానికి నిధులు మంజూరు చేసి లబ్ధిదారులకు దళితబంధు అందించాలని లబ్ధిదారులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వారు నవతెలంగాణతో మాట్లాడారు. దళితబంధు సాధన సమితి ఆద్వర్యంలో దళిత బంధు లబ్ది దారుల ఎంపిక చేసినట్టు తెలిపారు. కాగా ఎన్నికల కోడ్ రావడంతో నిలిచి పోయిందన్నారు. దళిత బంధు నిధులు మంజూరు చేయడంలో ప్రభుత్వం జాప్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే సోమవారం ప్రధాన ప్రతి పక్షమైన బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్ రావు తోపాటు మిగతా ప్రతి పక్షలాను సైతం కూడ కలిసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామిళ్ళ కిరణ్, సంపత్ మహరాజ్, మంథేన సమ్మయ్య,మంథేన సమ్మయ్య పులిగంటి రామన్న, రాజాభాపు పాల్గొన్నారు.



ఉత్తమ ఫారెస్ట్ మహిళ ఉద్యోగులకు గోల్డ్ మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు

సాయిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు పురస్కరించుకుని అల్ ఇండియా అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ నెంబర్ 542. జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి, రాష్ట్ర అధ్యక్షులు లింగమల్ల శంకర్,పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కె.వెంకటస్వామి,ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మన్ చేతులమీదుగా కాళేశ్వరం జోనల్ మల్హర్ మండలంలో కొయ్యూర్ రేంజ్ పరిధిలో అటవీశాఖ బీట్ ఉత్తమ మహిళ ఉద్యోగులుగా ఎంపికైన వి.వనజ (ఎడ్లపల్లి బీట్ పరిధి),సిహెచ్ పద్మ (కాపురం బీట్ పరిధి),బి.మీనా (పివినగర్ బీట్ పరిధి) తదితరులకు గోల్డ్ మెడల్స్ ప్రసంశ పత్రాలు,అవార్డులు,శాలువాతో ఘనంగా సన్మానాలు,పూలే జీవిత చర్రిత గ్రంథం అందజేసినట్లుగా ఎంపిక కమిటీ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్,జాతీయ మానవ హక్కుల మండలి మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, ఉపాధ్యక్షుడు బండి సుధాకర్ లు తెలిపారు. ఈ సందర్బంగా మాట్లాడారు మహనియురాలు సావిత్రీబాయి పూలే 194 జయంతిని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా కేంద్రములోని అమర్ చంద్ కల్యాణ మండపం జెండా చౌరస్తాలో ప్రశంస పత్రాలు,మెమెంటోలు అందజేసినట్లుగా తెలిపారు.

ప్రభుత్వ గురుకులాల్లో చేరి విజేతలుగా నిలవాలి

- జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ

నవతెలంగాణ - ములుగు

ప్రభుత్వ గురుకులాల్లో చేరి విద్యావంతులై విజేతలుగా నిలవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ పేర్కొన్నారు.

గురుకుల వి టిజి సెట్ పోస్టర్ ను సోమవారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆవి ష్కరించి అడిషనల్ కలెక్టర్ మాట్లాడారు. 2024 - 25 విద్య సంవత్సరానికి 5వ తరగతి ప్రవేశాల కొరకు అర్హత కలిగిన విద్యార్థుల నుండి దరఖా స్తులు ఆహ్వానిస్తున్నామని, విద్యార్థులు సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు. 2023 -24 లో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తులు ఈనెల 20వ తేదీ వరకు చేసుకోవాలన్నారు. గురుకుల ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించబడుతుందన్నారు. గురుకులాలలో సీటు సాధించుటకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకో వాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ , విద్యార్థులకు ఇది సువర్ణ అవకాశామని తప్పకుండా వినియోగించుకోవాలని కోరారు. గురుకులలో చదివే విద్యార్థులకు అన్ని రకాల మెరుగైన సౌకర్యాలు ఉచితంగా ఉంటాయని తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ గురుకుల సెట్ పరీక్షకు అందరూ హాజరయ్యేలా గ్రామ పంచాయతీలో ప్రచారం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్, టీఎస్ డబ్ల్యు ఆర్ ఎస్ జాకారం ప్రిన్సిపాల్ యాదగిరి, టీఎస్ డబ్ల్యు ఆర్ ఎస్ గర్ల్స్ ములుగు ప్రిన్సిపాల్ శారద, టీఎస్ డబ్ల్యు ఆర్ ఎస్ ఏటూరునాగారం ప్రిన్సిపాల్ అంకయ్య, పేరెంట్స్ కమిటీ చైర్మన్ నల్లబెల్లి సాంబయ్య పటేల్, అధ్యాపకులు కె.సురేష్ బాబు, పి.రామ్ రెడ్డి, టీ.పిచ్చిరెడ్డి, పి.శిరీష తదితరులు తెలిపారు.

కొనసాగుతున్న బడి బయట పిల్లల సర్వే

నవతెలంగాణ - ములుగు






2023-24 విద్యా సంవత్సరం కు సంబంధించిన బడి బయట పిల్లల గుర్తింపు సర్వే జిల్లాలో మూడు వారాల నుండి జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని సోమవారం తెలిపారు. 5-14 సంవత్సరాల వయసు కలిగిన వారిని ఎలిమెంటరీ స్థాయి పిల్లలుగా గుర్తించి వారిని సమీప ప్రభుత్వ పాఠశాలలో వయసుకు తగిన తరగతిలో చేర్పించారు. 15-19 వయసు కలిగి బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారిని సమీప సార్వత్రిక పాటశాల కేంద్రం లో నమోదు చేస్తున్నట్టు చెప్పారు. ఈ సర్వేను జిల్లా లోని 29 మంది స్కూల్ కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్‌లు వారి సముదాయ పరిధి ఆవాస ప్రాంతాలలో చేస్తున్నా రని అన్నారు. ప్రతి రోజు ఒకటి లేదా రెండు ఆవా స ప్రాంతాల్లో కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ ఇంటింటికి తిరుగుతూ నెల రోజుల పాటు చేస్తారని చెప్పారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మండల నోడల్ అధికారులు మండల విద్యాశాఖ అధికారులు ఈ సర్వేలో పాల్గొని పర్యవేక్షణ చేస్తారని చెప్పారు. దీనికి గాను జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా కార్మిక శాఖ అధికారి, పోలీస్ వారు సహకారం తీసుకొని బడి ఈడు పిల్లలు పని లో లేకుండా చర్యలు తీసు కుంటామని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి మాట్లా డుతూ ఈ నెల 11వరకు కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ లు సర్వే చేయాలని, ఇటుక బట్టీలు, హొటల్ లు, రైస్ మిల్లులు, వ్యవసాయ క్షేత్రాలు విధిగా సం దర్శించి సంస్థ యజమానికి బడి వయసు పిల్లలని పనిలో తీసుకోకుండా సూచనలు చేయాలని చెప్పారు. ఇప్పటి వరకు జిల్లాలో ఎలిమెంటరీ స్థాయిలో 72 మంది సెకండరీ స్థాయిలో 23 మంది బడి బయట పిల్లలని గుర్తించి సమీప పాట శాలలో నమోదు చేశామన్నారు. బడి ఈడు పిల్లలను వ్యాపారస్తులు ఎవరు కూడా పనిలో పెట్టు కోకూడదని, వారిని సమీప పాఠశాలలో చేర్పించాలని వారు కోరారు.

ముమ్మరంగా ప్రజాపాలన దరఖాస్తుల ఆన్లైన్ కార్యక్రమం

నవతెలంగాణ-గోవిందరావుపేట



నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమ దరఖాస్తుల ఆన్లైన్ కార్యక్రమం ముమ్మరంగా కొన సాగుతోంది. మండలంలోని పస్రా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎంపీడీవో కార్యాలయం తహ సీల్దార్ కార్యాలయంలో ఆన్లైన్ చేసే కార్యక్రమాలు మూడు రోజులుగా ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, తహసిల్దార్ రాజకుమార్, ఎంపీఓ సాజిదా బేగం తెలిపారు. 40 మంది ఆపరేటర్లు నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. ఆపరేటర్లకు అన్ని రకాల మౌలిక సదు పాయాలను సమకూర్చడం జరిగిందని తెలిపారు. మరో రెండు మూడు రోజుల్లో ఆన్లైన్ కార్యక్రమాలు పూర్తవుతాయని అన్నారు. మండల వ్యాప్తంగా 10851 దరఖాస్తులు 18 గ్రామ పంచా యతీల ద్వారా వచ్చినట్లు తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆపరేటర్లు నిర్విరామంగా శ్రమిస్తున్నారని పేర్కొన్నారు.

ఐటిడిఏ శాఖల్లోని ఉద్యోగాలను భర్తీ చేయాలి

- తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు అరుణ్ కుమార్

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ



షెడ్యూల్ ప్రాంతాల్లో అన్నిశాఖల ఉద్యోగాలను ఐటీడీఏ ద్వారా భర్తీ చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం ముట్టడి, ధర్నా కార్యక్రమాన్ని ఆదివాసీ హక్కుల పోరాట సమితి, తుడుం దెబ్బ ములుగు జిల్లా కమిటీ, ఆదివాసీ నిరుద్యోగ సమితి, ఆదివాసీ సేవ సమితి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన మైపతి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి '5' షెడ్యూల్ భూభాగంలోనీ క్లాజు (1) ప్రకారం స్థానిక ఆదివాసీల చేతనే ఉద్యోగాల భర్తీ చేపట్టాలి కానీ ఆదివాసీ నిరుద్యోగులకు దక్కాల్సిన ఉద్యోగాలన్నీ జనరల్ నోటిఫికేషన్ తో మైదాన ప్రాంత వాసులను ఉద్యోగ భర్తీ చేస్తున్నారని ఆరోపించారు. మన రాష్ట్రంలో ఉద్యోగ భర్తీ ప్రక్రియకు జీవో 317 ద్వార ప్రామాణికం తీసుకుంటున్నారు. తప్ప షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న జీవోలను ఉల్లంఘించి చట్ట వ్యతిరేక చర్యలు చేస్తున్నారని అన్నారు. సివిల్ సర్వీసెస్ లో ఉన్న ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్‌లు కూడా జీవో లను అమలు చేయకపోవడం దారుణం అన్నారు. ఏజెన్సీ డీఎస్సీలు 2014 వరకు ఐటీడీఏ పరిధిలో రిక్రూట్మెంట్ చేపట్టి ఇప్పుడు ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు. భారత రాజ్యాంగంలో 5 షెడ్యూలు అమలులో ఉన్నప్పటికీ, ఆర్టికల్ 342 ప్రకారం షెడ్యూల్ ఏరియా సర్టిఫికెట్లు ఇవ్వాలని స్పష్టంగా ఉన్నప్పటికీ స్థానిక ఎమ్మార్వోలు, జిల్లా కలెక్టర్లు, ఆదివాసీలకు ఏజెన్సీ సర్టిఫికెట్లు ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. ఐదో షెడ్యూల్ భూభాగం ఉన్న ఆదివాసీలు ప్రస్తుతం బతికున్న శవాలుగా ఈ ప్రభుత్వాలు పరిగణి స్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజా నారాయణ, నిరుద్యోగ సమితి జిల్లా నాయకులు సిద్దబోయిన రమేష్, వజ్జరాజు, ఎట్టి వేణుగోపాల్, చింత కార్తిక్, గోంది అశోక్, మద్దెల రాజశేఖర్, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్ర దానకార్యదర్శి కోర్ని బెల్లీ గణేష్, ప్రచార కార్యదర్శి ఇర్ప ప్రభాకర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లెం అశోక్ పాల్గొన్నారు.

డాటా ఎంట్రీ త్వరితగతిన చేయాలి : ఎంపీపీ

నవతెలంగాణ-శాయంపేట



కాంగ్రెస్ ప్రభుత్వం అభయ హస్తం 5 గ్యారెంటీ పథకాల అమలు కోసం ఇటీవల చేపట్టిన ప్రజా పాలన గ్రామసభలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో డాటా ఎంట్రీ త్వరితగతిన చేయాలని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు చేపడుతున్న డాటా ఎంట్రీని సోమవారం ఆయన సందర్శించి పరిశీలించారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లు చేస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈనెల 17 లోపు డాటా ఎంట్రీ ని పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామిశెట్టి లతా లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ ధైనంపల్లి సుమన్, ఎంపిటిసి అజ్మీర ఉమా రఘు సింగ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
హనుమకొండ
మంగళవారం | జనవరి 09, 2024 | www.navatelangana.com

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

నవతెలంగాణ-మట్టెవాడ



నూతన పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలనీ మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ శంకర్‌రావు అన్నారు. ఏఐఆర్ఎఫ్ పిలుపు మేరకు మజ్దూర్ యూనియన్ వరంగల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు సికింద్రాబాద్ డివిజనల్ సెక్రటరీ రవీందర్ తో కలిసి హాజరైన ఆయన దీక్ష చేపట్టిన కార్మికులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానం వల్ల ఉద్యోగులకి ఆర్థిక భరోసా లేదని పాత పెన్షన్ విధానం అమలు చేయాలనీ డిమాండ్ పాత పెన్షన్ పెన్షన్ విధానం అమలు చేసే వారికే రానున్న ఎన్నికల్లో ఓటు వేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మజ్దూర్‌యూనియన్, బ్రాంచ్ సెక్రటరీ యుగంధర్, చైర్మన్ ముకుందాం, సుధాకర్, బాబురావు, అహ్మద్, రామారవు బిక్షపతి, రమేష్, రాజు,బాలాజీ, వర్మ, రాజేష్‌లు పాల్గొన్నారు.

ఎంజీఎం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సహకరించాలి

నవతెలంగాణ-మట్టెవాడ

ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం (ఐయన్టియూసి) ఎంజిఎం బ్రాంచ్ ప్రెసిడెంట్ గద్దెల ప్రేమలత అధ్యక్షతన నూతన సంవత్సర సంబరాలు ఎంజీఎం ఆస్పత్రిలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వి. చంద్రశేఖర్ చేతుల మీదుగా ఆయన చాంబర్లో కేక్‌కట్ చేసి ఉద్యోగులు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్, కొప్పు ప్రసాద్, ప్రేమలత మాట్లాడుతూ ఎంజీఎం లో పేషెంట్లకు వైద్య సేవలు అందించుటలో అహర్నిశలు కృషి చేసి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చుటకు మా వంతు సహకారం అందిస్తున్నామని అన్నారు. నర్సింగ్ ఆఫీసర్స్ అందరికి సమానంగా విధులు నిర్వహించుటకు సరైన డ్యూటీ రోస్టర్ వేయుటకు ఆదేశాలు ఇవ్వాలని కోరినారు.,అలాగే ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను కుడా సూపరింటెండెంట్ పరిష్కరించాలని విన్నవించడం జరిగిందని. సూపరిండెంట్ సానుకూలంగా స్పందిస్తూ తమ వద్దకు రాతపూర్వకంగా తెచ్చిన ఏ సమస్య నైనా వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజిఎం ఆర్ఎంఓ డాక్టర్ అంబి శ్రీనివాస్, ఎంజిఎం బ్రాంచ్ ఫార్మసీ సూపర్ వైజర్ ఎంకి పద్మావతి, సునీత, ఎంజీఎం ఐఎన్టియుసి యూనియన్ సభ్యులు రాజ్యలక్ష్మి,ప్రీతి, సజని, సుప్రియ, సరళరాణి, సల్మా, శ్యామల, సజన, ఉదయ్ కృష్ణ, రమాదేవి, బిక్షపతి, ఉమాదేవి,జమున,సుచరిత, అనురాధ పాల్గొన్నారు.

గృహలక్ష్మి లబ్ధిదారులకు బిల్లులు చెల్లించాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

గృహలక్ష్మి పథకానికి ఎంపికైన లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బిల్లులు చెల్లించాలని బొల్లెపల్లి లక్ష్మి, మేడి జ్యోతి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు బోడ కల్పన, భూక్య శాంతమ్మ, భాషబోయిన పూలమ్మ, భూక్య లక్ష్మి, నూకాల రమేష్, ముత్యాల రాజేష్ కుమార్, తాళ్లపెల్లి అనిత, భూక్య అనూష తదితరులు పాల్గొన్నారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ కోమటి వీరస్వామి (82) అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రాత్రి మరణించగా సోమవారం కూతురు సృజన వీరస్వామి చితికి నిప్పు పెట్టి దహన సంస్కారాలు నిర్వహించారు. వీరస్వామి మృతివార్త తెలుసుకున్న పలువురు సోమవారం ఆయన భౌతిక కాయానికి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. డాక్టర్ జయపాల్ రెడ్డి, డాక్టర్ కాశయ్య, సర్పంచ్ కందగట్ల రవి, ఉపసర్పంచ్ ధైనంపల్లి సుమన్, లియాఫీ జేఏసీ పరకాల శాఖ అధ్యక్షులు బూర బాబు, నాయకులు ఆకుల రవీందర్, దేశిని రాజేశం గౌడ్, రాజేశ్వరరావు, విజయ భాస్కర్, కుమారస్వామి, లింగారావు, వీరస్వామి, తిలక్ బాబు, రిటైర్డ్ టీచర్స్ సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

అగ్రంపహాడ్ సమ్మక్క పూజారి సరోజనమ్మ మృతి

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని అగ్రంపహాడ్ సమ్మక్క పూజారి గోనెల సరోజనమ్మకు ఆదివారం గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించారు. చికిత్స జరుపుతుండగా తుది శ్వాస విడిచారని వైద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-చెన్నారావుపేట

వీధి వంచించిన పేదలకు అభాగ్యులకు తమ వంతు సహాయ సహకారాలు అందించి వారి బాధలో తోడుగా ఉంటామని జోనల్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కంది కృష్ణ చైతన్యరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రానికి చెందిన వజ్జంతి షణ్ముఖ చారీ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూఇటీవల మరణించారు. మతుని కుటుంబ ఆర్థిక పరిస్థితి స్థానిక యువకుల ద్వార తెలుసుకుని 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో వజ్జేస్తీ రాజు,రమేష్, మతుడి కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

ఎండి అన్వర్‌కు సేవారత్న అవార్డు

నవతెలంగాణ-హన్మకొండ



హైదరాబాదుకు చెందిన శ్రీ వాగ్దేవి వాద్య సంగీత కళా నృత్య సంసతి సంస్థ వారు హనుమకొండకు చెందినఅయాన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు , అయాన్ గ్రూప్‌ఆఫ్ ఇనిస్టిట్యూట్ చైర్మెన్‌మొహమ్మద్ అన్వర్ కి ప్రతిష్టాత్మక సేవారత్న అవార్డును అందజేసారు. గత దశాబ్ద కాలంగా అన్వర్ చేసిన అనేక సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా గుర్తు చేస్తు , ముస్లీం అయినప్పటికి ప్రతి యేట వేలాది మట్టి వినాయకులను పంపిణీ చేయడం, ఎంబిబిఎస్ విద్యార్థులను దత్తతకి చేసుకొని చదివించడం లాంటి అనేక సేవలు అందిస్తు ఎవరికి ఏ కష్టం వచ్చిన తను ముందుండి ఆదుకోవడం హర్షణీయమని ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో అన్వర్‌ను శాలువాతో సత్కరించి, గోల్డ్‌మెడల్, అవార్డును బహుకరించారు.

ఆరె సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని ఆరెపల్లిలో సోమవారం ఆరె సంక్షేమ సంఘ మండల అధ్యక్షులు దుర్నాల రాజు ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్లను విడుదల చేసి 24 గ్రామాలకు క్యాలెండర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు హింగే శివాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి వజ్ర కిషన్ రావు, జిల్లా ముఖ్య సలహాదారులు పెర్వాలా లింగమూర్తి, రంపీస మనోహర్, లడే శివ, మండల గౌరవ అధ్యక్షులు ఇటీకాల పాపారావు, మొకిడే మహేందర్, ఎడ్ల బాపురావు, గుండెకారి శ్రీనివాస్, రఘుసాల సంజీవరావు, దుర్నాల బాపురావు, రాజేశ్వర్ రావు, వినయ్, రవీందర్, కిషన్ రావు, రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

టీఎన్‌జీవోస్‌కు అంగన్‌వాడీల శుభాకాంక్షలు

నవతెలంగాణ-సుబేదారి

అంగన్వాడీ టీచర్స్ ,హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు పి.సరస్వతీ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు టీ ఎన్ జీ ఓస్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ను కలెక్టరేట్ లోని టీఎన్జీవో భవన్లో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలుతెలియజేస్తూ ఘనంగా సన్మానించినారు. ఈసందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లు,హెల్పర్లకు ఎలాంటి సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం కొరకు కృషి చేస్తానని వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బైరి సోమయ్య, సహాధ్యక్షుడు పుల్లూరు వేణు గోపాల్, అంగన్వాడీ టీచర్స్ రజీత, పద్మ, సుగుణ, మమత, సుష్మచం ద్ర, మనోహర, వెంకటలక్ష్మి, అనిత, రఘు, వాసవి, రామగాంధీ, జ్యోతి, టీఎన్జీఓస్ నేతలు రాజేష్ ఖన్నా, సలీం, భగవాన్ రెడ్డి, యమున, శ్రీలత, పద్మ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తాం : ఎమ్మెల్యే దొంతి



నవతెలంగాణ-ఖానాపురం

మండల రైతులు అధైర్యపడవద్దని పాకాల చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తామని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు యాసంగి పంట సాగుకై పాకాల నీటిని సోమవారం ఎమ్మెల్యే చేతుల మీదగా విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... పాకాల చెరువు నీరు తూములకున్న లీకేజీ ద్వారా వధాగా పోతుందని అన్నారు. యాసంగి పంట సాగుకై పూర్తిస్థాయిలో తూములను మరమ్మత్తులు చేయించి నీటి వధాను కట్టడి చేస్తామని అన్నారు.ఆయకట్టు కాలువలు పూర్తిస్థాయిలో మరమత్తులు చేసి చివరి ఆయకట్టు రైతుల పంట పొలాలకు నీటిని అందిస్తామని అన్నారు. అనంతరం పాకాల కట్టపై నెలకొన్న కట్టమైసమ్మను సందర్శించి పూజలు నిర్వహించారు. ఆయన వెంట నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, అశోక్ నగర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎల్తి శ్రీనివాస్, నీటిపారుదల శాఖ ఏఈ రమేష్ తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీకొని బాలిక మృతి

నవతెలంగాణ-వేలేరు

మండల కేంద్రం వేలేరు నుండి కమ్మరిపేటకు వెళ్లే ప్రధాన రోడ్డు మార్గంలో వేగంగా వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో బకాటి సంకీర్తన (10) అక్కడికక్కడే మృతిచెందినట్లు ఎస్ఐ డి.హరిత తెలిపారు. ధర్మసాగర్ మండలంలోని దేవనూరుకు చెందిన బకాటి రాజు తన కుమార్తెతో కలిసి ద్విచక్ర వాహనంపై వెళుతున్న క్రమంలో వేలేరు గ్రామ సమీపంలో వేగంగా ట్రాక్టర్‌ను నడుపుతున్న డ్రైవర్ కొండే సదానందం రెప్పపాటులో ఢీకొట్టడంతో బాలిక మృతి చెందిందన్నారు. డ్రైవర్ అతివేగంగా నిర్లక్ష్యంగా ట్రాక్టర్‌ను నడపడం వల్లనే ప్రమాదం చోటు చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతురాలి తండ్రి రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



జీడబ్ల్యుఎంసీలో వేగంగా కొనసాగుతున్న ప్రజాపాలన దరఖాస్తుల కంప్యూటరీకరణ



నవతెలంగాణ-వరంగల్

ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తుల సమాచార నమోదు (ఆన్లైన్) ప్రక్రియ బల్దియా వ్యాప్తంగా ఉన్న 66 డివిజన్ ల నుండి స్వీకరించిన దరఖాస్తు సంబంధ సమాచారం నాలుగు కేంద్రాల్లో వేగం గా కొనసాగుతుంది. స్వీకరించిన దరఖాస్తుల ఎంట్రీ ఈ నెల 17 లోగా పూర్తి చేయాలనీ ప్రభుత్వం ఆదేశిం చిన దరుమిలా నగర వ్యాప్తం గా వివిధ కళాశాల లకు చెందిన విద్యార్థిని విద్యార్థుల తో పాటు ఆన్ లైన్ దరఖాస్తుల నమోదు ప్రక్రియ పై అవగాహన కలిగిన డేటాఎంట్రీ ఆపరేటర్లతో నమోదు కొనసాగుతుంది. బల్దియా వ్యాప్తం గా ఈ నెల 6 వరకు ఐదు గ్యారంటీ లతో పాటు సాధారణ, రేషన్ కార్డుల కోసం మొత్తం 2,82,820 దరఖాస్తులు స్వీకరించిన నేపథ్యంలో 4 కేంద్రాల్లో ఇప్పటి వరకు 600 మంది డేటా ఆపరేటర్లతో 45 వేల దరఖాస్తుల కంప్యూటరీకరణ పూర్తి చేసి, మిగితా దరఖాస్తుల ఎంట్రీ ప్రక్రియ చురుకుగా కొనసాగుతుందని అధికాలు పేర్కొన్నారు.

పీఆర్‌టీయూ టీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-వేలేరు

మండలకేంద్రం వేలేరు మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల ఆధ్వర్యంలో పిఆర్టీయూ టిఎస్ క్యాలెండర్ మండల తహశీల్దార్ హెచ్.కోమి ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దాదార్ తోపాటు, ఎంపిడిఓ లక్ష్మీప్రసన్న, ఎస్‌హెచ్ఓ హరిత, మండలంలోని హెచ్ఎంలు కె.జయసాగర్, జి.రాజన్న, చంద్రమౌళి, లీలాబాయి, డి.ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ మన్మోహన్, ఎస్.ప్రవీణ్ కుమార్, లీలారాణి, జిల్లా బాధ్యులు ఆర్.భానుప్రసాద్ రెడ్డి, పి.వెంకటేశ్వర్లు, ఎస్.వీరయ్య, పిఆర్టీయూటి టిఎస్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వి.రవీందర్‌రెడ్డి, ఎర్ర తిరుపతి, సుమన్ బాబు, పాధ్యాయులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల సాధనలో పీఆర్టీయూ టీఎస్ సంఘం చేస్తున్న కృషి అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారిని శ్రీమతి రత్నమాల అన్నారు. సోమవారం మానవ వనరుల కేంద్రంలో పిఆర్‌టియు టిఎస్ మండల శాఖ క్యాలెండర్ ను జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి శ్రీమతి రత్నమాల, పాపయ్యపేట కాంప్లెక్స్ ఉపాధ్యాయురాలు పాపమ్మ ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి గుండేటి మహేందర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇంద్ర కరుణాకర్ రెడ్డి పోలేపల్లి రవి గుగులోతు శేఖర్ లడే రవీందర్ జిల్లా కార్యవర్గ సభ్యులు విజేందర్, ఆంజనేయులు వెంకటేశ్వర్లు, రాజేందర్ మండల కార్యవర్గ సభ్యులు ఇంద్రసేనారెడ్డి , కుమారస్వామి, జ్యోతి, మాధురి, లింగారెడ్డి, అంజాద్ ,బాషా ,ప్రతాప్, రవిశంకర్ ,సంతోష్, రవి ,మల్లేష్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రామ మందిరం అక్షింతలు వితరణ

నవతెలంగాణ-శాయంపేట

అయోధ్యరామ మందిరం ట్రస్ట్ ద్వారా 500 మంది వేద పండితులతో పూజిం చిన అక్షింతలను సోమవారం శ్రీ రామాంజనేయ భజన మండలి భక్తులు గ్రామస్తులకు అక్షింతలను అందజేశారు. ముందుగా గ్రామంలోని శ్రీ సంజీవ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు రాజు అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాందాడి రాజు, తడక సదానందం, కూనూరు రాజు, శ్రీధర్, రవి, రమేష్, మహేందర్, ప్రభాకర్ రెడ్డి, సాంబరెడ్డి, మల్లయ్య, రామ్ రెడ్డి, కుమారస్వామి, శంకర్ పాల్గొన్నారు.

పర్వతగిరి : మండలం లోని అన్నారం షరీఫ్ లో సోమవారం అయోధ్య శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు అన్నారం వారి ఆధ్వర్యంలో సోమవారం అయోధ్య అక్షింతలను గ్రామంలో గడప గడపకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చేబెల్లి మహేందర్ యాదవ్, సహా సంయోజక్ గొల్లపెల్లి సంతోష్ కుమార్, ఆలయ పూజారి రామగిరి దామోదర చార్యులు, రామ సేవకులు గొల్లపెల్లి అనిల్,చెలుకలపెల్లి జంపయ్య, రాగి రత్నాకర్, బుర్ర సంతోష్,గొల్లపెల్లి రాకెష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-చెన్నారావుపేట

ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నికైన చెన్నారావుపేట కస్తూర్బా ఉపాధ్యాయురాలు మెట్టుపల్లి జ్యోతి, ఇటీవల బదిలీపై వెళ్లిన సబిత, సంధ్య, మంజుల, అనిత, నాగరాణి, మౌనిక, స్వరూప, పి మౌనికలను సోమవారం మండల లీడ్ ఫౌండేషన్ అధ్యక్షుడు నర్మెట్ట యాదగిరి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తేజస్విని . షాహీన, పల్లవి, రాజ్యలక్ష్మి రజిత, రజని, రజిత, దేవిక, విపంచి, ఉమ, సుజాత, కవిత, ఎం.మౌనిక, జీ.మౌనిక, కమలమ్మ, స్వప్న ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాపాలనలో 14,194 దరఖాస్తులు

నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన అభయహస్తం 6 గ్యారెంటీ పథకాల అమలులో భాగంగా గత నెల 28 నుండి జనవరి 6 వరకు గ్రామపంచాయతీ కార్యాలయాలలో ప్రజాపాలన గ్రామసభలలో 24 గ్రామపంచాయతీలలో ప్రజల నుండి 14,194 దరఖాస్తులు స్వీకరించినట్లు తహసిల్దార్ సుభాషిని, ఎంపీవో రంజిత్ కుమార్ తెలిపారు. 24 గ్రామాలలో కుటుంబాల సంఖ్య 10 వేల 803 ఉండగా, దరఖాస్తులు మాత్రం 14,194 వచ్చినట్లు తెలిపారు. ఐదు గ్యారెంటీ పథకాలకే కాకుండా కొత్త రేషన్ కార్డు, ఇతర పథకాల కోసం 1729 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. అప్పయ్యపల్లిలో 90, ఆరేపల్లిలో 155, ప్రగతిసింగారం 675, గంగిరేణిగూడెం 287, గట్లకానిపర్తి 846, గోవిందాపూర్ 371, హుస్సేన్ పల్లి 142, జోగంపల్లి 328, కాట్రపల్లి 496, కొప్పుల 1495, కొత్తగట్టుసింగారం 468, మైలారం 760, నరసింహులపల్లి 144, నేరేడుపల్లి 572, సూర్జహాన్పల్లి 135, పత్తిపాక 1480, పెద్ద కొడపాక 1219, రాజుపల్లి 245, సాధోనిపల్లి 282, శాయంపేట 2227, సూరంపేట 218, సూర్య నాయక్ తండా 231, తహరాపూర్ 893, వసంతపూర్ 435 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ దరఖాస్తులు అన్నింటిని ఆన్లైన్ లో డాటా ఎంట్రీ చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజా పాలనలో 10922 దరఖాస్తులు

ఆత్మకూరు : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రారంభించిన ఆరు గారెంటీల అభయ హస్తం దరఖాస్తులు ఆత్మకూరు మండలం అంతటా 10568 కుటుంబాలు ఉండగా 10922 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాలు దరఖాస్తులు ఈ విధంగా వచ్చినవి. కోత్తగట్టు- 197, లింగమడుగు పల్లి-233, నాగయ్యపల్లి-214, మల్కాపేట 349, ఆత్మకూర్ -2299, నీరుకుళ్ళ-1286, తిరుమలగిరి 188, కటాక్షపూర్ 353 , పెద్దాపూర్ 1120, అక్కంపేట 1069, పెంచికలపేట-914, చౌళ్లపల్లి - 651, గుడెప్పాడ్ -598, అగ్రంపహాడ్ -436, హౌజుబుజుర్గ -526 , కామారం -490 దరఖాస్తులు అందయాని ఎంపిడివో తెలిపారు.

దరఖాస్తులను కలెక్టర్ ఆదేశానుసారం కంప్యూటీకరణ జరుగుతుందని ఆయన తెలిపారు.

పోచమ్మ మైదాన్ కూడలిలో ఆటో స్టాండ్ వివాదం

- సర్ది చెప్పిన ట్రాఫిక్ ఏసీపీ భోజరాజు, సీఐ వెంకన్న

నవతెలంగాణ-వరంగల్

గ్రేటర్ వరంగల్ మహానగరం పోచమ్మ మైదాన్ కూడలిలో ఆటో స్టాండ్ సంబంధించి స్థానిక డ్రైవ ర్లకు,నేరుగా వెళుతున్న ఆటో డ్రైవర్ల మధ్య సోమ వారం వివాదం చోటు చేసుకుంది. ట్రాఫిక్ సీఐ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం స్థానిక ఆటో డ్రైవర్లకు,నేరుగా వెళ్తున్న ఆటో డ్రైవర్లకు మధ్య ఆటో లను నిలిపే క్రమంలో గొడవ జరుగుతున్న విషయం తెలుసుకునీ, వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ భోజరాజు, ట్రాఫిక్ సీఐ వెంకన్న వెంటనే అక్కడకి చేరుకొని ఆటో డ్రైవర్లకు సర్ది చెప్పి అక్కడ నుండి పంపి వేశామని, అక్కడ ప్రశాంతత వాతావరణం ఏర్పడిందని తెలిపారు. త్వరలోనే నేరుగా వెళ్తున్న డ్రైవర్లకు, స్థానిక డ్రైవర్లకు మధ్య ఎలాంటి వివాదం జరుగకుండా శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు.

దామెరలో నేతల సభాస్థలి పరిశీలన

నవతెలంగాణ-దామెర

దామెర మండల కేంద్రంలో ఈనెల 10న నిర్వహించబోయే వికసిత్ భారత్ సంకల్ప యాత్రకి ముఖ్యఅతిథిగా మధ్యప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ విచ్చేస్తున్న సందర్భంగా సోమవారం ప్రభుత్వ అధికారులతో సన్నాక సమావేశం పోచమ్మ దేవాలయం వద్ద స్థల పరిశీలన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, సీఐ మల్లేష్ యాదవ్, ఎస్సై అశోక్, బిజెపి నాయకులు డాక్టర్ విజయ చందర్ రెడ్డి, డాక్టర్ కాశీప్రసాద్‌రావు, మండల అధ్యక్షులు జంగిలి నాగరాజు, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు, సర్పంచ్‌గురజాల శ్రీరామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లు కోల్పోయాం .. ఆదుకోండి

- ఎంపీడీవో, తహశీల్దార్‌కు లబ్దిదారుల వినతి

నవతెలంగాణ-ఖానాపురం

కొత్త ఇల్లు మంజూరవుతుందన్న ఆశతో పాత ఇంటిని కూల్చి పనులు ప్రారంభించాం ఇప్పుడు నూతన ప్రభుత్వంలో గృహలక్ష్మీ పథకాన్ని రద్దు చేశారని వీధినపడిన తమ కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ నిరుపేదలు, లబ్దిదారులు తహశీల్దార్, ఎంపీడీవోలకు సోమవారం వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా లబ్దిదారులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గృహలక్ష్మీ పథకం ద్వారా మండలంలో 350 మంది లబ్దిదారులకు గృహ నిర్మాణానికి ప్రొసిడింగ్ కాపీలు అం దించారని తెలిపారు. ప్రస్తుతం కొన్ని ఇళ్లు బేస్‌మెంట్ లెవల్‌లో, మరికొన్ని స్లాబ్ లెవల్ లో ఉన్నాయన్నారు. కానీ ఎన్నికల కోడ్ అడ్డు రావడంతో ప్రభుత్వం నుండి రావాల్సిన బిల్లులు లబ్దిదారులకు అందలేదన్నారు. అనంతరం ఎన్నికల్లో ప్రభుత్వం మారడంతో గృహలక్ష్మీ పథకాన్ని రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేయడంతో నూతన గృహ నిర్మాణాలు మధ్యలోనే ఆగిపోయి వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని అన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి అభయ హస్తం పథకంలో అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లో వారికి మొదటి ప్రాధాన్యత అందించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

వేణుగోపాల స్వామికి గరుడ వాహన సేవ

నవతెలంగాణ-మట్టెవాడ

శ్రీ వేణు గోపాల స్వామి దేవాలయం లో ధనుర్మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందులో భాగంగా ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని గరుడ వాహన సేవా, తిరు విధుల గుండ ఆలయ అర్చకులు వేద పారాయణలతో మహిళలు మంగళహారతులు తో మంగళవాయిద్యాలోతో అత్యంత వైభవంగా శ్రీ వేణు గోపాల స్వామి వారి గరుడవాహన సేవ నిర్వహించారు. ఈ ఉత్సవంలో బ్రహ్మోత్సవా కమిటీ అధ్యక్షులు యిరుకుల్ల రమేష్,సభ్యులు తోట నవీన్ కుమార్, కొత్త వెంకటకష్ణ, బెజుగం రజినీకాంత్, దివ్వెల శ్రీనివాస్, పాలరాపు పనేష్,దివ్వెల నాగరాజు, నీలా రాజన్న, ఆకుల సర్వేశ్వర్ రావు, గన్ను సతీష్, బోనగిరి రాజు,నగబోతు రమేష్ అయిత నరేష్, అయిత కష్ణకాంత్ పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-శాయంపేట

విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యాబుద్దులు బోధించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యాబుద్ధులు బోధించి స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. జి. మేఘన డిఈఓగా వ్యవహరించగా, కే.వరిష్ట ప్రధానోపాధ్యాయులుగా, బి. హారిక పిఈటిగా, వీరితో పాటు 18 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు హెచ్ఎం శ్రీలత బహుమతులను అందజేశారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు అమూల్య ఎంపిక

నవతెలంగాణ-పర్వతగిరి

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వరంగల్ ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు జనగామలోని ధర్మకంచెలో జరుగగా 14 ఏళ్ల బాలికల విభాగంలో రాణించి, రాష్ట్రస్థాయి పోటీలకు పర్వతగిరి మండలంలోని కొంకపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని మేక అమూల్య ఎంపికైనందుకు హెచ్ఎం అల్లందాసు బిక్షపతి, గ్రామ సర్పంచు వర్కాల రమేష్, ఉప సర్పంచ్ రంగు రంజిత్ కుమార్, ఎంపీటీసీ కరిమిళ్ళ మోహన్ రావు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు బిక్షపతి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో రాణించాలన్నారు.రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు శిక్షణను అందిస్తున్న పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు బిల్లం రవీనా ను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విశ్వనాథ శర్మ, వెంకట్రాం నర్సయ్య, కుమారస్వామి , విశ్వనాథం, వెంకటేశ్వర్లు, సతీష్ కుమార్, లలిత తదితరులు పాల్గొన్నారు.

ఏవివి హై స్కూల్లో నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-మట్టెవాడ

ఏవివి హై స్కూల్లో గత సంవత్సరము స్కూలు విద్యార్థులు సాధించిన విజయాలను గుర్తుచేసుకుంటూ విద్యార్థులు ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి ఎదగాలని, ఉత్సాహంగా మాథ్స్ ఎగ్జిబిషన్లో వారి ప్రావీణ్యాన్ని గుర్తింపుకు మెడల్స్, సర్టిఫికేట్స్ అందజేయడంతో పాటు నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా పాఠశాల కార్యదర్శి చందా విజయ కుమారు 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేసి విద్యార్థులకు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ భుజేందర్ రెడ్డి , పాలకమండలి శాశ్వత సభ్యులు చందా శ్రీకాంత్ , అకాడమిక్ కొర్డినేటర్ టి. వాసుదేవరావు మాట్లాడుతూ మానవ సంబంధాలు అన్ని కూడా గణిత సంబంధాలే అని పేర్కొన్నారు.

ఈ కార్య క్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ టి. వాసుదేవరావు, డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ వేంకటేశ్వర్లు, హెడ్ఓడి లైబ్రరీ శ్రీనివాస్,సంజీవ్, ఉపాధ్యాయులు వాసంతి, భాగ్యలక్ష్మి సుధా రాణి, ర మాదేవి, వీరేశలింగం, ఫిలిప్ లాజరస్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

టిపిటిఎఫ్ డైరీ ,క్యాలండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-హనుమకొండ

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం విద్యాశాఖాధికారి శ్రీమతి వాసంతి చేతుల మీదుగా టిపిటిఎఫ్ నూతన డైరీ, కాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భముగా డిఈఓ మాట్లాడుతూ టిపిటిఎఫ్ క్రమ శిక్షణ గల సంఘమని విద్యార్థులు విద్యాభివృద్ధికి కృషి చేయాలని, విద్యార్థుల్లో సామర్థ్యాలు పెంపొందించాలని, విద్యార్థుల డ్రపౌట్ లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమానికి టిపిటిఎఫ్ సీనియర్ నాయకులు మైస శ్రీనివాస్,పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కడారి భోగేశ్వర్ రాష్ట్ర కార్యదర్శి గారులు హాజ రై ప్రసంగించారు. టీపీటీఎఫ్‌కు గొప్ప చరిత్ర ఉన్నదని గత ఫెడరేషన్ ఉపాధ్యాయ ఉద్యమ చరిత్ర ఆధారంగా ఈ సంవత్సరం కూడా టి పి టి ఎఫ్ ఉద్యమ కార్యచరణ మరింత సమర్థవంతంగా నిర్వహించు కొనుటకు జిల్లా, మండల బాధ్యులు ముఖ్య కార్యకర్తలు బాగా పనిచేసి మన సంఘం యొక్క ఆశయాలను కొనసాగించాలని, ప్రభుత్వ పాఠశాల పరిరక్షణతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయులు మరింత అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పూజారి మనోజ్ ప్రధాన. కార్యదర్శి,అశోక్,,జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకట్,రాజేష్, వెంకటేశ్వర రావు, ఉమ్మడి జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి బిమళ్ళ సారయ్య, ఉమేశ్, చక్రు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కరోనా జే1 పై అవగాహన

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం కరోనా జే1 పై విద్యార్థులకు ఉపాధ్యాయ బందం అవగాహన కలిగించారు. ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ చాప కింద నీరు లాగా కరోనా జే1 విజంభిస్తుందని, ఈ వేరియంట్ కేరళ రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా కనుక్కోవడం జరిగిందనీ అన్నారు. దీర్ఘ కాలిక జబ్బులు ఉన్నవారు ఈ కరోనా జే1తో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. చలికాలంలో మరింత జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కరోనాకు ఏ విధంగానైతే జాగ్రత్తలు తీసుకున్నారో అదేవిధంగా మాస్కులు ధరించాలని, చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని, శానిటైజర్లు ఉపయోగించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి, బాపురావు, అంగన్వాడీ టీచర్స్ భీముడు లక్ష్మి నందిపాటి సంధ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించాలి

నవతెలంగాణ-హనుమకొండ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజా పాలనలో దరఖాస్తులు పెట్టుకున్న వారిలో అర్హులైన వారందరికీ త్వరితగతిన సంక్షేమ పథకాలు అందించేందుకు చర్యలు చేపట్టాలని బికెయంయు జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ఇలాంటి ప్రజాపాలన కార్యక్రమాలు నిర్వహించి ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని గత ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి అన్ని కుటుంబాలకు సంబం ధించిన వివరాలను సేకరించినప్పటికీ తగినవిధంగా వారికి సంక్షేమ పథకాలను అందించడంలోనాటి ప్రభుత్వం ఘోరంగా విఫలమైనందుననే ప్రజలు మార్పును కోరుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన గ్యారెంటీలను, ఎన్నికల మేనిఫెస్టోను విశ్వసించే ప్రజలు అధికారాన్ని అప్పగించారన్నారు. ఏమాత్రం కాలయాపన చేయకుండా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేకూర్చాల న్నారు. 100రోజులలో వీటన్నింటిని అమలుచేస్తామని చేసిన వాగ్దానాన్ని నిలుపుకునేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోపనపల్లిలో మల్లిఖార్జున పురుషుల పొదుపు సంఘం మూడవ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం 2024 సంవత్సర క్యాలెండర్ ను కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యం లో ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో బాగంగా సర్పంచ్ పంజా మ హేష్, ఎంపీటీసీ సూర రమేష్, ఉపసర్పంచ్ సూర అశోక్ లు పాల్గొని కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి గాను ప్రోసీడింగ్ కాపీని సంఘానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.